నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శనివారం | ఆగస్టు 10. 2024 | www.navatelangana.com

బాలరాజుకు ఘన సన్మానం



నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీపీ బాలరాజుకు మండలంలోని మహిళా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రాజునాయక్ తహసీల్దార్ కిష్టానాయక్ హాజరై మాటాడారు మండలంలో పాఠశాలల అభివృద్ధికి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు సమస్య ఉన్న తన సమస్యగా ముందుండి పరిష్కరించే గొప్ప మనసున్న విద్యా ప్రేమికుడని కొనియాడారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ డీఐఈఓగా ఉమా మహేశ్వర్



నవ తెలంగాణ మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ జిల్లా నూతన డీఐఈఓగా శుక్రవారం గంగిశెట్టి ఉమా మహేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శ్రీధర్ సుమన్ వరంగల్ జిల్లా ఖానాపూర్ కళాశాలకు బదిలీ కావడం వల్ల వరంగల్ జిల్లా ఇంటర్ విద్యాధికారిగా నియమించబడ్డారు. ఇందులో భాగంగా జడ్చర్ల(కో-ఎడ్యుకేషన్) జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్న ఉమామహేశ్వర్‌కు ఇంటర్ విద్యాధికారి బాధ్యతలు అప్పగించారు. ఇంటర్మీడియేట్ బోర్డ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ పోస్టులో బాధ్యతలు స్వీకరించి, జిల్లా కలెక్టర్‌కు, ఇంటర్ విద్య అధికారులకు తగు నివేదికలు పంపించినట్లు తెలిపారు.

వృక్షశాస్త్రంలో వరలక్ష్మి ప్రతిభ



నవతెలంగాణ - జడ్చర్ల

బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీజేడ్సీ చదివిన విద్యార్థిని పి. వరలక్ష్మి ఉస్మానియా విశ్వ విద్యాలయం నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలో వృక్షశాస్త్రం విభాగంలో 54 వ ర్యాంక్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సుకన్య తెలిపారు. వరలక్ష్మి చదువులో మొదట నుండి చురుకుగా ఉండేదని డిగ్రీ పరీక్షల్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన కనపరిచేదని కళాశాల వృక్షశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డా. సదాశివయ్య తెలిపారు.వరలక్ష్మి జడ్చర్ల మండలంఉద్దండాపూర్ గ్రామానికి చెందిననీలమ్మ,శ్రీనివాసుల నాల్గవ సంతానం.మంచి ర్యాంకు సాదించిన వరలక్ష్మిని తల్లిదండ్రులు, గ్రామస్తులు, కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. నర్మద, అధ్యాపకురాలు లత, పూర్వ ప్రిన్సిపాల్‌డా.అప్పియ చిన్నమ్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అభినందించారు.

వరద బాధితులకు సీఐటీయూ నిధి సేకరణ



నవతెలంగాణ మహబూబ్ నగర్

కేరళ రాష్ట్రం వాయనాడు వరద బాధితులకు సంఘీభావంగా సీఐటీయూ నాయకులు నిధి సేకరించారు. శుక్రవారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో 6600 వందలు రూపాయలు సంఘీభావ నిది సేకరించారు.కూరగాయల మార్కెట్లో హమాలీ,సీడబ్ల్యూసీ కార్మికులతో రూ .6600.నిధులు సేకరించారు .కేరళ రాష్ట్రం వయనాడ్‌లో జరిగిన బీభత్సాన్ని అందులో మరణించిన కుటుంబాలకు గాయపడిన క్షతగాత్రులకు ఈ సహాయ నిధిని సీఐటీయూ ఆల్ ఇండియా కమిటీ ద్వారా అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మహేష్,రాజు,సతీష్,చిన్న కేశన్న భగవంతు శ్రీను దస్తయ్య అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్



నవతెలంగాణ-జడ్చర్ల

గత 12 సంవత్సరాల నుండి జడ్చర్ల మున్సిపాలిటీలో పనులు చేసిన కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ అన్నారు.జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, దోపిడికి వ్యతిరేకంగా పోరాడే హక్కును ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమపాళ్లల్లో అందించాలన్నారు. ప్రభుత్వ పాలకులు అధికారులు కృషి చేయాలి కానీ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ కార్మికులకు అందించాల్సిన హక్కులను పురపాలక మండల కమిటీ, మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం, వివక్ష ల వల్ల కార్మికుల హక్కులు హరించి వేస్తున్నారని ఆరోపించారు. గత 12 సంవత్సరాల నుంచి జడ్చర్ల మున్సిపాలిటీలో పనులు చేసిన కార్మికులను పర్మినెంట్‌చేసి, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ తదితర పేర్లతో కార్మికులను పనిలో నియమించి అతి తక్కువ వేతనాలు ఇస్తూ పనులు చేయించుకుంటు న్నారన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలో కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత ఐదు రోజులుగా జడ్చర్ల మున్సిపాలిటీలో కార్మికుల నిరసనలకు మద్దతుగా నిలిచి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈనెల 16న కార్మికులందరూ తమ విధులను బంద్ చేసి నిరవధిక సమ్మె చేపడుతారని ప్రజాప్రతినిధులను అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నర్సింలు,జడ్చర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల వెంకటేష్, టౌన్ అధ్యక్షులు మల్లేష్ ,ఉపాధ్యక్షులు కేశవులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, దేవమ్మ ,అంజమ్మ,యాదమ్మ ,పవిత్ర,వాటర్‌సప్లై యాదయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

- భారీ ఎత్తున పాల్గొన్న ముస్లింలు


నవతెలంగాణ - మహబూబ్ నగర్

మిల్లీ మహాజ్ మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు మజీదుల ఎదుట జుమా నమాజ్ అనంతరం సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్,సయ్యద్ సమీర్ అహ్మద్ తదితర మతపెద్దలు సంతకాలు చేశారు.ఈ సందర్భంగా మిల్లీమహాజ్ నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్టంలో అధికారాలను హరిస్తూ వక్ఫ్ ఆస్తులపై నియంత్రణ సాధించడానికి కేంద్ర ప్రభుత్వం సవరణలు తీసుకొస్తున్నదని ఆరోపించారు.సవరణలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టి వీటిని టీడీపీ, జనతాదళ్, బీఆర్ఎస్ పార్టీల నాయకులకు పంపుతామని తెలిపారు.పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆయా పార్టీలు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో మిల్లీమహాజ్ మహబూబ్ నగర్ చీఫ్ ప్యాట్రన్, ఖాజ ఫయాజుద్దీన్ అన్వర్ పాషా ,కన్వీనర్ తఖీ హుస్సేన్, నాయకులు మిర్జా బుద్దూస్ బేగ్ హాఫిజ్ ఇద్రీస్, అబ్దుల్లా సున్నీ, నూరుల్లాఖాన్, మహ్మద్ వాజిద్, అహ్మద్ అలీసనా, అబ్దుల్ జకీ, తయ్యబ్ బాష్వార్, మహ్మద్ ఇమ్రాన్, అర్షద్ అలీ, సల్మాన్, మహ్మద్ మక్సూద్, కలీముల్లా హుస్సేని,ఇలియాజ్ ముజాహిద్,సాజిద్,ఇమ్రాన్‌ఖురేషి పాల్గొన్నారు.



సిబ్బంది లేక ఇబ్బందులు ?

- బీసీ వెల్ఫేర్‌ను వెనకబడేశారు
- తెలంగాణలో ఇద్దరే జిల్లా అధికారులు
- రాష్ట్రంలో 22 మంది మాత్రమే సిబ్బంది
- ఒక్కో జిల్లాలో 15 మందికి పైగా ఉండాలి
- 700 హాస్టల్‌లో 70 వేల మంది విద్యార్థులకు సేవలు
- కార్పోరేషన్‌లను విలీనం ?
- శిథిల వ్యవస్థలో వెల్దండ బీసీ హాస్టల్
- భయం గుంపిట్లో విద్యార్థులు


వెల్దండ బీసీ హాస్టల్ లో..



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాష్ట్రంలో అత్యంత జనాభా కల్గిన బీసీ వెల్ఫేర్ నిర్వహణ కష్టసాధ్యంగా మారింది. ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్ల కార్పోరేషన్‌ల నిర్వహణ జరగాలంటే కార్యాలయాల్లో సిబ్బంది పూర్తి స్థాయిలో ఉండాలి. జిల్లా అధికారులకు అందుబాటులో ఉండే క్లర్కులు, జూనియర్ అసిస్టెంట్లు లేకపోవడం చేత పని జరగడం లేదు. ఉమ్మడి జిల్లాలో 700 హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో సుమారు 72 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. హాస్టళ్లతో పాటు కార్పోరేషన్ల నిర్వహణ కోసం ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఉంది. ఒకో కార్యాలయంలో ఇద్దరు జూని యర్ అసిస్టెంట్లు, ఒక సీనియర్ అసిస్టెంటు, సూపరిండెంటు, ఒక బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా అధికారి, సహాయ అధికారి, ఒక సెక్షన్ ఆఫీసర్ ఉండాలి. కార్పోరేషన్‌లో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంటు, అక్కౌంటెంటు,ఇద్దరు అంటెండర్లు,ఒక డ్రైవర్, ఇలా మొత్తం 15 మంది వరకు ఉండాలి. వీరి సహాయ సహ కారాలతో జిల్లా అధికారి నోటిఫైల్ తర్వాత నెంబరు వేయాలి. అప్రూవల్ లెటర్ పెట్టాలి. మిస్టేక్ లేకుండా చూసు కోవాలి. ఇన్‌వర్డ్ సెక్షన్‌లో ముద్రలు వేయించుకొని రాష్ట్ర కాంద్రానికి లబ్ధిదారులకు అందజేయాల్సి ఉంది. ఇంత పని చేయాలంటే ఉండాల్సి సిబ్బంది ఉండాలి.జిల్లాలు ఏర్పడక ముందు జరిగిన దానికి రిపోర్టు కావాలని అడిగితే సమాచారం ఇవ్వడం మరీ కష్టం. అదేవిధంగా వెల్దండ బీసీ హాస్టల్ భవనం కూలడానికి సిద్దంగా ఉన్నది.

దీంతో అక్కడ విద్యార్థులు భయం గుప్పిట్లో బతుకున్నారు. అందుకే ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ వెల్ఫేర్ కార్యాలయానికి అవసరమైనా సిబ్బందిని ఏర్పాటు చేసి పనులు సత్వరం పూర్తి చేయడానికి ప్రభుత్వం సహకరించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.


వెల్దండ బీసీ హాస్టల్ లో..

జిల్లాలు ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్రంలో ఒకో జిల్లా కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ కార్యాయంలో 15 నుంచి 20 మంది సిబ్బంది ఉండేవారు.బీసీ వెల్ఫేర్‌లో ఇప్పుడు ప్రతి జిల్లాకు ఒకరిద్దరు మాత్రమే ఉన్నారు. జిల్లా కేంద్రం నుంచి ఒకో రోజు 10 నుంచి 15 రిపోర్టులు సమాచార నిమిత్తం రాష్ట కేంద్రానికి పంపాల్సి ఉంటుంది. సిబ్బంది లేకండా బీసీ వెల్ఫేర్‌ను నెట్టుక రావడం కష్టసాధ్యమైన పని. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత జనాభా ఉన్న బీసీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ఆశాఖలో సరైన సిబ్బంది లేకపోవడంతో సంక్షేమ హాస్టళ్లు, కార్పోరేషన్ల నిర్వహణ భారంగా మారిందని పలువురు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీసీ వెల్ఫేర్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కార్పొరేషన్‌ల ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. పథకాలను ఉపయోగించుకొని ప్రయోజకులు కావాలని కోరు తున్నాం. బీసీ హాస్టల్‌లో విద్యార్థు లకు మౌళిక వసతులు కల్పించాం. ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు లేవు. ఏవైన సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొని వచ్చి సమస్యల పరిష్కారానికి సహక రించాలని కోరుతున్నాం.

ఖజానిజాం అలీ అప్సర్,
బీసీ వెల్ఫేర్ అధికారి నాగర్‌కర్నూల్ జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15 న మహబూబ్ నగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలన్నారు. స్టేజ్, సీటింగ్, పి.ఎ.సిస్టమ్, తాగునీరు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, గౌరవ ముఖ్య అతిథి ప్రసంగం రూపొందించాలన్నారు.



పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్.సి.సి. క్యాడెట్ మార్చ్ ఫాస్ట్ ఏర్పాట్లు, గ్రౌండ్ లో మెడికల్ టీమ్ తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే శకటాల ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలని ఆదేశించారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టరు ఎస్.మోహన్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి కె.వి.వి.రవి కుమార్, అదనపు ఎస్.పి.రాములు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత : కలెక్టర్


మహబూబ్‌నగర్‌లో..

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మొక్కల సంరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయి అన్నారు.శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనం ఆవరణంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి,పీయూ అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను కాపాడితే వాతావరణ సమ తుళ్యత కాపాడిన వాళ్ళం అవుతామని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ ఎన్ని పీజీ కోర్సు ఉన్నాయన్నారు. పీజీ తరువాత మీ లక్ష్యాలు ఏమిటి అని, చదువు కునేటప్పుడే ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని, అది సాధించే విధంగా కష్టపడాలన్నారు. కార్యక్ర మంలో రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, వైస్ ఛాన్సెలర్ అహ్మద్ నదీమ్,నర్సింహులు,మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా ఫారెస్ట్ అధికారి సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రయ్య, పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.


మహమ్మదాబాద్‌లో..


రాజాపూర్ : స్వచ్ఛదనం- పచ్చదనం లో భాగంగా శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సరళ ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్,దివాకర్‌రాజు, సరోజ, రమాదేవి, శ్రీనివాసులు, రాధా, వెంకటమ్మ అరుంధతి పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : స్వచ్ఛదనం-పచ్చదనంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో దేవన్న అన్నారు. పచ్చదనం- స్వచ్ఛదనం లొ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాదిర్యాల్ గ్రామంలో పరిసరా ప్రాంతాలను పరిశీలించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఏపీవో హరి చందర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ హాజి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించడంతో పాటు మొక్కలు నాటి పర్యావరణ పరి రక్షణకు సహకరించాలని అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తాజుద్దీన్, సెక్షన్ అధికారులు సురేందర్, శ్రీనివాసులు,బీట్ అధికారులు హఫీజ్, ఆంజనేయులు, ఉదయేశ్వర్,స్వాతి, అన్నపూర్ణ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛతనం పచ్చదనం న్యూట్రి గార్డెన్స్ కార్యక్రమం పై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయేంద్ర బోయి చేతులు మీదుగా విద్యార్థులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.విద్యాశాఖ వారు పాఠశాల విద్యార్థులకు ఈ కార్యక్రమం పై ఉపన్యాసం వ్యాసరచన పోటీలు నిర్వహించడం మంచి పరిణామన్నారు. ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ,ప్రోత్సాహక రెండు బహుమతులు చొప్పున విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ :వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని జోన్-7 జోగులాంబ డిఐజిఎల్ ఎస్ చౌహన్ పేర్కొన్నారు. వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఎస్పీ డి జానకి, జిల్లా అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్,డీఎస్పీవెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో బీజేపీ విధానాల పై పోరాడుదాం

- కార్మిక సంఘాల పిలుపు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

దేశ స్వతంత్ర పోరాటాన్ని మలుపు తిప్పిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు అన్ని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ చౌరస్తాలో ఆల్ ట్రేడ్ యూనియన్స్ రైతు, వ్యవసాయకార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదన్నారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని స్వావల ంబనను తాకట్టు పెడుతున్నదని, నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిల పడుతుందని తెలిపారు. మన జాతీయ వనరులు సంపదను లూటీ చేస్తుందని తెలిపారు. ఎందరో త్యాగదనుల పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్రాన్ని నేడు బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.నాడు స్వాతంత్రం కోసం సాగిన క్విట్



ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైందని, భారతదేశాన్ని క్విట్ ఇండియా స్ఫూర్తితో కాపాడుకునే బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. మన దేశాన్ని రక్షించుకునేందుకు పోరాటాలు ఉధృతం చేయాలని, అందుకు ఆగస్టు 9 నుండి 14 వరకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు జన జాగరణ నిర్వహించాలని జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి కార్మికులు రైతులు, వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాకం రామ్మోహన్, ఐఎన్‌టిసిజిల్లా అధ్యక్షులు వి .రాముల యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై లక్ష్మయ్యలు పిలుపునిచ్చారు. ఇందులో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులుసురేష్, ఆనందు ,నంసింహ, సిఐటియు నాయకులు బి చంద్రకాంత్ ,రాజ్ కుమార్,ఐఎన్టియుసి నాయకులు మహేష్, కృష్ణారెడ్డి ,వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్టఆంజనేయులు,నాగర్ కర్నూల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షులు బిఆంజనేయులు, మల్లేష్ పాల్గొన్నారు



ఆదివాసులు ఐక్యతతో హక్కులను సాధించుకోవాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

గిరిజనులు, ఆదివాసులు ఐక్యతతో హక్కులను సాధించుకోవాలని జిల్లా రెవెన్యూ అదన కలెక్టర్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ కళాభవన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, ఆదివాసి ప్రజలు ఐక్యంగా ఉండి మీ యొక్క హక్కులు సాధించగలరన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి వచ్చే అన్నీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్,భాస్కర్ శృట్య నాయక్ ,జిల్లా స్పోర్ట్స్ అధికారి, చెంచు నాయకులు అంజిలయ్యా ,సర్పంచ్, శ్రీ రాములు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు గిరిజన ప్రజలు పాల్గొన్నారు.



రాజాపూర్ :బాలానగర్ మండల కేంద్రంలో ఎన్‌హెచ్ 44 వద్ద చౌరస్తాలో ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ గిరిజన సంఘం జెండాను జిల్లా అధ్యక్షులు బీమ్లా నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్ నాయక్, ఆవిష్కరించారు.మన గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కోవాలంటు పేర్కొన్నారు.మన గిరిజన జాతులు మెరుగుపడాలంటే గిరిజన సంఘాలు ఏకమై తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు శ్రీకర్, రెడ్యా నాయక్, నర్సింహా ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికురాలు జంగా అనంతమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె అంత్యక్రియలకు డీఆర్‌డీఏ పీడీ నరసింహులు రూ.10 వేల చెక్కును అనంతమ్మ కూతురుకు అందజేశారు. గ్రామ పంచాయతీలో ఆమె కూతురుకు పని చేసేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో యశోదమ్మ, ఈఓఆర్‌డి వెంకట్ రెడ్డి ,ఏపీఎం సుదర్శన్ పంచాయతి కార్యదర్శి దీప్తి, ఎంపీడీవో సిబ్బంది, కృష్ణాజి రావు ,పంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి బాలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నాడు -నేడు కాంగ్రెస్‌ది అహింసా మార్గం

- ప్రతిపక్షాల ఆరోపానాలను ప్రజాక్షేత్రంలో తేలుస్తాం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఆనాడు దేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ చూపించిన అహింస మార్గంలోని క్విట్ ఇండియా ఉద్యమాన్ని నడిపించి నేడు కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అదే మార్గంలో అధికారంలోకి వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.శుక్రవారం క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెద్దుల కొత్వాలు తో కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో ఎందరో జాతీయ ఉద్యమ నాయకులు అహింస మార్గంలో గాంధీ చూపిన దారిలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ,పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, సీనియర్ నాయకులు ఎంపీ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, రూరల్ మండల్ అధ్యక్షులు మల నర్సింహారెడ్డి నాయకులు పాల్గొన్నారు.



పలు వివాహాలకు ఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



శుక్రవారం నాడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ,కొత్తకోటలో బీఆర్ఆర్ గార్డెన్లో ఉప తాసిల్దార్ నాగరాజు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .అనంతరం వనపర్తిలో సింధు గార్డెన్లో సత్యనారాయణ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నాగవరం తండాకు చెందిన బుచ్చా నాయక్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎంపీ గార్డెన్ లో సుగురు ఆంజనేయులు యాదవ్, కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను దీవించి అనంతరం అందరితో కాసేపు పలకరించి వివిధ రకాలైన సమస్యల గురించి విని వారి సమస్యల పరిష్కారం నిమిత్తం పలు సూచనలు సలహాలు హామీలిచ్చారు. ఆయన వెంట లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ,వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి సీపీఐ(ఎం)వినతి

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో సమస్య లను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, గ్రామ నాయకులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా గ్రామంలో రోడ్ల మీద మురికి నీరు చేరి గుంతల మయంగా మారాయన్నారు. రోడ్ల పక్కన డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక దోమలు వాలి విష జర్వాలు సంభవించే అవకాశం ఉందన్నారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ , రోడ్ల పక్కన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. అర్హులైన వారందరికీ, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నరసింహ, చంద్రయ్య కురుమయ్య ,కృష్ణయ్య రాముడు, మల్లేష్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

మార్కెట్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ మార్కెట్ యార్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది..నూతనంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్,వైస్ చైర్మన్ అజ్జకోలు తిరుపతి రెడ్డిని శుక్రవారం నాడు వేర్వేరుగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడారు.వ్యవసాయ మార్కెట్ కోసం ఏర్పాటు చేసిన భూములను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొరారు.మార్కెట్ యార్డ్ అభివృద్ధికి పెద్ద పీట వేసి అభివృద్ధి చేయాలని చర్చించినట్లు తెలిపారు.రైతులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలన్నారు. వారు తీసుకువచ్చే పంటలకు మార్కెట్ యార్డ్ లో కనీసం మద్దతు ధరలను నిర్ణయించి, పేద రైతులకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వెంకటేష్, కోట కొండ చెన్నయ్య, చిరంజీవి,సత్యనారాయణ, మణి వర్ధన్,మొగిలి,నాగ శేషు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ కు సన్మానం

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఉత్తమ ప్రిన్సిపాల్ గా సౌమ్యుడు, అజాత శత్రువుగా పేరు తెచ్చుకుని విద్యార్థినీ విద్యార్థులకు మంచి సేవలు అందించి సాధారణ బదిలీపై వెళ్తున్న ఉత్తమ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ బదిలి అయ్యారు. అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు శుక్రవారం ఘనంగా శాలువా, పూలబొకేతో సత్కరించారు. కార్యక్రమంలో అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, టీడీపీ రాష్ట్ర నాయకులు కొత్త గొల్లశంకర్, మాజీ సర్పంచ్ మేకల రవికుమార్, రమేష్, గౌనికాడి యాదయ్య, ఖలీల్, వెంకటేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం పాత గ్రామపంచాయతీలో జరిగిన ప్రభుత్వ ఆయుర్వేద క్యాంపు విజయవంతమైనట్లు ఆయుర్వేద వైద్యులు గీత పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ క్యాంపు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు క్యాంపు కొనసాగించినట్లు ఆమె పేర్కొన్నారు.96మందికి మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య సిబ్బంది, గ్రామాల వృద్ధులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ - మదనాపురం

వర్షాకాలంలో వ్యాదులు ప్రబలకుండా ఉండేందుకు అందరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రతన్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లిలో శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనంపై ర్యాలీ నిర్వహించిచారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రాజేష్ తో కలిసి పాఠశాలలో అవగాహన కల్పించారు.అనంతరం రాజేష్ మాట్లాడుతూ అందరూ మొక్కలను విరివిగా నాటుతు వాటి సంరక్షణకు చొరవ తీసుకోవాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, అంగన్వాడి,ఆశా కార్యకర్తలు సంధ్య, హంసమ్మ, జిలేఖ,శాయాది, భాగ్య,పాఠశాల ఉపాద్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రుచి ఎగ్‌కుల్ఫీ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని బస్సు డిపో రోడ్డు హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఎదురుగా రుచిఎగ్‌కుల్ఫీ సెంటర్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ ఉద్యోగాల మీద ఆధారపడి ఉండకుండా ప్రత్యామ్నాయ విధానాల ద్వారా జీవనోపాధి పొందుటకు ఈ మార్గాన్ని ఎంచుకోవడం మంచిదన్నారు.ప్రజలకు రుచికరంగా ఉండే ఎగ్ కుల్ఫీ తో పాటు రాగి ముద్ద, నాటుకోడి పులుసు ,చేపల పులుసు ,మొదలగు వివిధ రుచుల స్నాక్స్ ను అప్పు డప్పుడే తయారు చేస్తూ పలువురు మన్ననలు పొందడం జరుగుతుందని ఆయన అన్నారు

మొక్కలు సంరక్షించాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో కథలప్ప మండల వైద్యాధికారి రాజశేఖర్ మండల స్పెషల్ అధికారి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇండ్ల మధ్యలో మురికినీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పాత బస్టాండ్ పునః ప్రారంభం

నవతెలంగాణ- వనపర్తిరూరల్

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నటువంటి పాత బస్టాండ్ సెప్టెంబర్ మాసం 2004 లో ప్రారంభంలోకి వస్తుందని ఆర్టీసీ డిపో మేనేజర్ వి వేణుగోపాల్ తెలిపారు. దీనిని అందుబాటులోకి తేవడానికి 9,40,000 మంజూరు అయ్యాయని,ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్నటువంటి చైనా బజార్ వారికి నోటీసులు ఇచ్చామని సెప్టెంబర్ మాసంలో ప్రజలం దరికీ అందుబాటులోకి వస్తుందన్నారు.దీనిద్వారా నిత్యం 1500 నుండి 2000 వరకు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఆత్మకూరు, మహబూబ్‌నగర్,హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. నిత్యం 12 డీలక్స్ బస్సులు, రెండు సూపర్ లగ్జరీలు ,నాలుగు ఎక్స్ ప్రెస్, 10 పల్లె వెలుగులు నడుస్తున్నాయని తెలిపారు ఆర్టీసీ స్థలం అన్యాక్రాంతం కాకుండా ఆర్టీసీ సిబ్బంది ప్రోత్సలంతో ఈ ప్రదేశాన్ని తిరిగి వాడుకలోకి తీసుకురావడం జరిగిందన్నారు.

నిరుద్యోగ హక్కుల కోసం ఉద్యమించాలి

నవతెలంగాణ-మదనాపురం

నేటి యువత నిరుద్యోగ హక్కుల కొరకు ఉద్యమిం చాలని ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు వెంకట్ రాములు అన్నారు. మదనపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా సుధాకర్,ప్రధాన కార్యదర్శి నవీన్,ఉపాధ్యక్షులుగాశంకర్,సహాయ కార్యదర్శి సురేష్, కోశాధికారికార్తీక్,15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్పిఆర్డీ జిల్లా నాయకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

పోయిన ఫోన్ అప్పగింత

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామానికి చెందిన వెంకటేష్ ఫోన్ ఇటీవల పోగొట్టుకోవడం జరిగిందని ఫోన్ సాంకేతిక సహాయంతో ఫోన్ పట్టుకుని బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూరాల గ్రామానికి చెందిన వెంకటేష్ 28 జూలై 2023న ఖానాపూర్ లో బంధువుల శుభకార్యానికి వెళ్లిన సందర్భంలో తిరిగి ఊరికి వచ్చే క్రమంలో మొబైల్ ఫోన్ పడిపోవడం జరిగిందన్నారు. వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా శుక్రవారం ఆత్మకూరు పోలీసులు సిఈఇఆర్ అప్లికేషన్ ద్వారా బాదితుని ఫోను హైదరాబాదులో ట్రేస్ చేసి అతనికి అప్పగించినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డేను నిర్వహించాలి : కలెక్టర్





నవ తెలంగాణ - వనపర్తి

శుక్రవారం డ్రై డే కార్యక్రమంతో పాటు స్వచ్ఛధనం, పచ్ఛదనం కార్యక్రమం చివరి రోజు కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల్లో విస్తృతంగా పర్యటించి డ్రై డే కార్యక్రమంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.ఉదయాన్నే కొత్తకోట మున్సిపాలిటీ లోని 14వ వార్డులో డ్రై డే పనులను పరిశీలించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, రిసోర్స్ పర్సన్ లు ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పర్యటించిన కలెక్టర్ ఇరిగేషన్ శాఖకు చెందిన 4.5 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ట్రీ పార్క్ ను సందర్శించారు.పార్క్ లో నడక వ్యాయామం చేసుకునేందు కు దారి తో పాటు పార్కు లో దాదాపు 20 వేల మొక్కలు నాటినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. పార్కు మొత్తం కలియతిరిగిన కలక్టర్ మున్సిపల్ కమిటీని అభినం దించారు.

ఆత్మకూరు కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను పరిశీలిం చిన : కలెక్టర్

ఆత్మకూరు సి.హెచ్.సి సెంటర్ ను పరిశీలించిన కలక్టర్ రోగులకు అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు.అమరచింత మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్ఛదనంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు.లే అవుట్ లోని 10 శాతం స్థలం, రోడ్డుకు ఇరువైపులా ఏవెన్యు ప్లాంటేషన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం దారిలో సైతం పిచ్చి మొక్కలు తీయించి మొక్కలు నాటించాలన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.మున్సిపాలిటీలో ఉన్న కొన్ని సమస్యలను వార్డు సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో సమస్య వచ్చినప్పుడు తాగు నీటికి ఇబ్బందులు ఏర్పడుతుందని, బోర్లు వేసేందుకు అనుమతు లు ఇవ్వాలని కోరారు. చెత్త సేకరణ వాహనాల సంఖ్య పెంచాలని, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణా నికి ఆదేశించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా వనపర్తి బస్ డిపో నుండి ఆత్మకూరు వరకే బస్సు వస్తుందని, అమర్చింత వరకు వచ్చేవిధంగా డిపో మేనేజర్ ను సూచించాలి అని కోరారు. స్పందించిన కలెక్టర్ డి.యం తో చర్చిస్తానని తెలిపారు.అంతకు ముందు చేనేత కార్మికుడు దేవరకొండ లచ్చన్న ఇంటిని సందర్శించారు. చేనేత దినోత్సవం సందర్భ ంగా ఉత్తమ అవార్డు గ్రహీత అయిన లచ్చన్న ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి మగ్గాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రత్యేక అధికారులు మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా . జయచంద్ర మోహన్, ప్రోగ్రాం అధికారులు డా . సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మున్సిపల్ చైర్మన్లు విశ్వేశ్వర సుంకేశిని, యం. గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, తహాశీల్దార్లు వెంకటేశ్వర్లు, రాజు, రమేష్ రెడ్డి, ఎంపీడీఓ లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యవంతులం : కలెక్టర్



వనపర్తి : స్వచ్ఛదనం పచ్ఛదనం రెండు పాటిస్తేనే మనుషులు ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం పై విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర బాలికల) లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఇళ్లలో నీటి నిలువలు లేకుండా అర గంట సమయం కేటాయించి శుభ్రం చేసుకోవాలని, అదేవిధంగా ప్రతి ఇంట్లో ఒక మొక్కను నాటే విధంగా విద్యా ర్థులు తమ తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. జిల్లాలో కొత్తకోట రెండవ పెద్ద మునిసిపాలిటీ అని అందువల్ల కొత్తకోట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. పెండింగ్ పనులు అన్ని పూర్తి చేయిస్తామని తెలిపారు. .విద్యార్థులు బాగా చదువుకొని తమ తల్లిదండ్రులతో పాటు కొత్తకోటకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు స్వచ్ఛదనం పచ్ఛదనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.వనపర్తి జిల్లాలో 450 మంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలని పేర్కొన్నారు. త్వరలోనే 11 వేల మంది ఉపాధ్యాయుల నియామకం పూర్తి అవుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మనం మహెూత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అర్ధాంతరంగా పనులు ఆగిపోయిన సమీకృత మార్కెట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.త్వరలోనే పనులు చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి స్వరణ్ సింగ్, మున్సిపల్ చైర్మన్ విశ్వేశ్వర సుకేషిని, మండల విద్యాధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో స్వచ్ఛదనం- పచ్ఛదనం

నవతెలంగాణ పెబ్బేరు

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పెబ్బేరు పురపాలక సంఘం లో స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమ సందర్భంగా శుక్రవారం కార్యక్రమాలను పరిశీలించారు. 12 వ వార్డు లోని గర్ల్స్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత విద్యార్థులు ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు.విద్యార్థులతో కలిసి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ నినాదాలు చేశారు. అటు వెంటనే స్కూల్ లో ఉపద్యాయులతో కలిసి శ్రమదానం.కార్యక్రమం నిర్వహించారు. తర్వత ప్రజలతో కలిసి డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో వైస్ చైర్మన్ కర్రెస్వామి, 3 వ వార్డు కౌన్సిలర్ పార్వతి, 12 వ వర్డ్ కౌన్సిలర్ సుమతీ ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ కె. అదిశేషు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరాజ్ అహ్మద్, జయరాములు, వర్డ్ ఆఫీసర్లు శిరీష, రాములమ్మ రుక్మిణీ, బాలీశ్వరమ్మ, ఉమావతి,సునీత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, అంగన్వాడీలు, ఉపధ్యాయులు, విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమంతో స్ఫూర్తి పొందాలి

- సీఐటీయూ, వ్యాకాస నాయకుల పిలుపు
- కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన
- ప్రజాసంఘాల నాయకులు. బాల్ రెడ్డి మండ్ల రాజు



నవతెలంగాణ - వనపర్తి

క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొంది ప్రజా సమస్యల సాధనకు ముందుకు సాగాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు కార్మికులకు పిలుపునిచ్చారు. జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు అండ్ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపుమేరకు సీఐటీయూ - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక ,ప్రజావ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు ప్రసంగించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామన్నారు. ఆగస్టు 9న 1942లో ఈ దేశాన్ని వదిలి వెళ్ళండి అని తెల్లదొరలకు పిలిపిస్తే, నేడు నరేంద్ర మోడీ ఎర్ర తివాచీ పరచి విదేశీ గుప్త కంపెనీలకు స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన వెంటనే బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి వంద రోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుందన్నారు. అందుకే తమకు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారని మోడీ ప్రభుత్వం చాటుకుంటుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సిఐటియు నాయకులు శివ, సూరి, బాబు, అంజనేయులు, వీరన్న , అడవన్న ,రాములు తదితరులు పాల్గొన్నారు.వనపర్తి పట్టణ బజార్ హమాలీలు పాల్గొన్నారు.

పెబ్బేరు : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అని ప్రజా సంఘాల నాయకులు బాల్ రెడ్డి, ఎం రాజు అన్నారు. శుక్రవారం జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు అండ్ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపుమేరకు సీఐటీయూ - తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెబ్బేర్ మండల కేంద్రం సుభాష్ చంద్రబోస్ చౌరస్తా దగ్గర కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక ,ప్రజావ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ నిరసన చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని ఆగస్టు 9న 1942లో ఈ దేశాన్ని వదిలి వెళ్ళండి అని తెల్లదొరలకు పిలిపిస్తే, నేడు నరేంద్ర మోడీ ఎర్ర తివాచీ పరచి విదేశీ గుప్త కంపెనీలకు స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు.అత్యంత కీలకమైన వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. కానీ అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్ద పీట దక్కిందన్నారు దేశంలోని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ. 26,వేల ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిలు రమేష్, సూర్యవంశం రాము, జిల్లా నాయకులు. ఊసన్న, మన్యం, బజార్ హమాలీ అధ్యక్షులు ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.



చిట్యాల పాఠశాల సమస్యలను తీర్చాలని అదనపు కలెక్టర్‌కు పెద్దిరాజు వినతి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

చిట్యాల ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలలు వినియోగంలోకి తీసుకురావాలని పెద్దిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ నగేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో 157 మంది విద్యార్థులు చదువుతున్నారని, 85 మంది అమ్మాయిలు, 102 మంది అబ్బాయిలు ఉన్నారని తెలిపారు. ఈ పాఠశాలలో మూత్రశాలలు ఉండి కూడా బిల్లులు రాని కారణంగా తాళాలు వేసి ఉంచారని తెలిపారు. ఇప్పుడు విద్యార్థులు ఆరుబయట కు వెళుతున్నారని చేప్పారు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయులు మలిపెద్ది చంద్రశేఖర్‌ను అడగగా వాటిని నిర్మించిన గుత్తేదారుకు బిల్లులు రానందున తాళాలు వేసి ఉంచారని చెప్పారు. ఇదే విషయాన్ని ఏ.ఈ సంతోష్‌ను వివరణ అడగగా వారం రోజుల లోపల సమస్య పరిష్కారమయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్య వినియోగంలోకి వారం రోజుల లోపల వినియోగంలోకి తీసుకురావాలని లేదంటే మేమే తాళాలు తీసి వినియోగంలోకి తీసుకొస్తామని వారన్నారు. కార్యక్రమంలోపోతూ శ్రీనివాసులు, కాటమోని శ్రీనివాసులు గౌడ్ ,గుట్టకాడి ఆంజనేయులు ఉన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

-ఎస్సై నరేందర్, సీఐ శివకుమార్

నవతెలంగాణ- ఆత్మకూర్

మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై నరేందర్, సీఐ శివకుమార్ పేర్కొన్నారు.పట్టణంలోని శుక్రవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ వేసుకోవాలని, స్పీడ్ గా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలని ఆటో డ్రైవర్లు ప్రజలను పరిమితికి మించి ఎక్కువ ఎక్కించుకోకూడదన్నారు. కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ పోలీస్ శాఖ సిబ్బంది,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి హక్కుల సాధనకు సేవలాల్ కృషి



నవ తెలంగాణ - వనపర్తి

ఆదివాసి హక్కుల సాధనకు వారి ఆరాధ్య దైవం సేవాలాల్ ఎంతగానో కృషి చేశారని జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ అధికారి నృషిత అన్నారు. శుక్రవారం గణపురం మండలం దొంతి కుంట తండా గ్రామపంచాయతీలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనులకు ఆదివాసుల సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నో చట్టాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. గిరిజనులు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కోర్టులో కూడా ఉచితంగా న్యాయం పొందే అవకాశం రాజ్యాంగం కల్పించాలని తెలిపారు. ఆదివాసులు తమ పిల్లల పురోభివృద్ధికి కృషి చేయా ల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 14వ తేదీన రాజీమార్గం ద్వారా కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలన్నారు. వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్ సివిల్ ,క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉత్తరయ్య, శ్రీదేవి కృష్ణయ్య చట్టాల గురించి అవగాహన కల్పించారు. గిరిజన సంస్థ అధికారి అయినా రంజోలి దిలీప్,ఆ సంస్థకు సంబంధించిన సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. సఖి కేంద్రం నిర్వాహ కురాలు కవిత, మహిళల సమస్యల పరిష్కారానికి సఖి కేంద్రం సేవలను వివరించారు. చెంచు జాతికి చెందిన రాజు, కృష్ణ, విద్యార్థులను సన్మానించారు.

వనపర్తి : అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సుషిత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనపూర్ మండల్ దొంతి కుంట తండా, గిరిజన ఆశ్రమ పాఠశాల ఘనపూర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థులకు, ఆదివాసి ఉద్యోగులను న్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన కార్యాలయం ఏవో ఆర్ దిలీప్ కుమార్, వసతి గృహ అధికారులు సత్తన్న, శివశంకర్, నరసింహ, శ్రీదేవి, న్యాయవాదులు ఉత్తరయ్య, శ్రీదేవి, కృష్ణ, సఖి కోఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని గిరిజన వసతి గృహాల్లో కార్యక్రమం నిర్వహించారు.

ప్రచార ఆర్భాటాలే - అభివృద్ధి శూన్యం

మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానివి ప్రచార ఆర్భాటాలకు రంగులు దిద్దడం తప్పా అభివృద్ధి మాత్రం చేసిందేమీ లేదని మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం నాడు విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రజానికాన్ని,రైతులను అయోమయంలోకి నెట్టిందన్నారు.దాదాపు ముప్పై వేల కోట్ల బడ్జెట్తో రుణమాఫీ కావాల్సి వస్తె అందులో అడపదడపగా పన్నెండు వేల కోట్లను కూడా రుణమాఫీకి ఉపయోగించకపోవడం చేత కానీ పాలనకు నిదర్శనమన్నారు.ఎంతో మంది రైతులకు ఆధార్, పాస్ బుక్కులో పేర్లు తప్పంటు బ్యాంకుల చుట్టూ తిరిగించడం సరైంది కాదని వారికి రుణమాఫీ,రైతులందరికీ బరోసా ఎప్పుడు వేస్తారో క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బందు ఏటా రెండు సార్లు సమయానికి రైతుల అకౌంట్లో పడేవని,రేవంత్ సర్కార్ మాత్రం అరకొ రగా రుణమాఫీ వేసి రైతు బందు, రైతు బరోసను మింగేస్తు ందని ఎద్దేవా చేశారు. 500 సిలి ండర్ అంటూ, మహిళలకు 2500బృతి అంటూ,రేషన్ కార్డులంటూ మైమరకపు మాటలను చెప్పి అధికార దాసోహం పొందేందుకు పన్నాగం పట్టిన కుట్రను ప్రజలు గమనిస్తున్నారని ఆరోపిం చారు.దేవరకద్ర



నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే నేటికీ కొనసాగు తున్నాయని గుర్తు చేశారు.ఆల హయాంలో మంజూరైన భవనాలు,అభివృద్ధి పనులు తప్పా కొత్తగా స్థానిక ఎమ్మెల్యే చొరవతో ఒరిగింది ఏమి లేదన్నారు.మండలంలో 11వ తేదీన జరిగే ప్రారంభోత్స వాలు, ఇతరత్రా కార్యక్రమాలు అన్ని ఆల చొరవతో గతంలో మంజూరు అయ్యాయని వాటికి ముసుగులు తొడిగి ప్రజల మధ్య ఆర్భాటాలు చేసేందుకే స్థానిక నాయకులు ఆరాటం చెందడం హాస్యాస్పదమన్నారు. మాయ మాటలు చెప్పడం మానేసి అభివృద్ధి కోసం ఆరాటం చెందాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మదనాపురం అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,డైరెక్టర్ మురళి,నాయకులు కొత్తపల్లి మాసన్న,రమేష్,రాములు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com



స్థానిక సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ-కోడేరు

స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో కోడేరు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వాళ్లందరికీ గతంలో ఇచ్చిన పట్టా సర్టిఫికెట్లకు ఇళ్ళ స్థలాలు మోకా చూపించి లబ్దిదారులందరికి రూ.5లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి సహకరించాలని డిమాండ్ చేశారు. జనుంపల్లి గ్రామంలో 100 మంది దళిత రైతులకు ఓఆర్‌సీ వచ్చినప్పటికీ రైతుల పేర్లు ధరణిలో నమోదు చేయలేదన్నారు. తక్షణమే స్పందించి రైతుల పేర్లు ధరణిలో నమోదు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని మాచుపల్లి గ్రామంలో 10ఏళ్ల క్రితం నాటిన విద్యుత్ స్తంభాలకు వైర్లు, విద్యుత్ దీపాలు అమర్చకపోవడం వల్ల ఎస్‌సీబీసీ కాలనీలు అంధకారంలో మగుతున్నాయని, శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను నాటాలన్నారు. రేకులపల్లిలో నడిరోడ్డుపై ఉన్న స్తంభాన్ని తక్షణమే తొలగించాలని, పలు గ్రామాల్లో డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలన్నారు. కోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న మురుగు నీటిని తొలగించి పరిశుభ్రత పాటించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే మండల ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ, సభ్యులు వి.రవి, ఎండీ.మాలిక్, వెంకటమ్మ, ఈశ్వర్ ఉన్నారు.

పేదలకు కొండంత అండ సీఎం సహాయ నిధి

- కాంగ్రెస్ యువ నాయకుడు దండు నరసింహ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రమాదాల గురైన, అనుకోకుండా వచ్చే వ్యాధులకు గురైన వారికి సీఎం సహాయ నిధి కొండంత అండగా ఉంటుందని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండు నరసింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన గోవిందు బాలయ్యకు రూ.43,500, సింగారం శంకరయ్యకు రూ.12 వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలం అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, తాజా మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యులు బాలపీరు, సీనియర్ నాయకులు అవగారి లక్ష్మయ్య, జట్టయ్య దాదే కురుమయ్య, ఉప్పరి శంకర్, యువనాయకులు బ్యాగరి మల్లేష్ పాల్గొన్నారు.

త్రీ కే రన్ విజయవంతం

నవతెలంగాణ-అచ్చంపేట

గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనంపై నిర్వహించిన త్రీ కే రన్ విజయవంతమయ్యింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని ప్రారంభించారు. జీఎస్ఎన్ బీఈడీ కాలేజ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు త్రికే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ప్రజలు, మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-కందనూలు

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడీదల రాము యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, తాలూకా ప్రధాన కార్యదర్శి సహదేవ్, యూత్ కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ బిజినపల్లి పవన్, ప్రెసిడెంట్ శ్రీకాంత్, మంగనూరు గ్రామ అధ్యక్షులు శీను, పరశురాం, సీనియర్ నాయకు లు శీను, రాములు, తదితర నాయకులు పాల్గొన్నారు.

'పట్టా పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేయాలి'

నవతెలంగాణ-కొల్లాపూర్

రైతులకు పట్టా పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్ నరసింహ డిమాండ్ చేవారు. శుక్రవారం కొల్లాపూర్ మండల్ నిర్మాణమా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, జిల్లా సమితి సభ్యులు గుర్రం కురుమయ్య, టౌన్ కార్యదర్శి యూసుఫ్, మొల చింతపల్లి శాఖ కార్యదర్శి జంగం శివుడు, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

- తహసీల్దార్ ప్రభాకర్

పెంట్లవెల్లి : మండలంలోని మంచాలకట్ట గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ ప్రభాకర్ గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోకా ప్రకారంగా భూములను కొలిచి ధరణిలో పొందుపర చాలని, భూమి ఉన్న ఇంకా పాస్ బుక్కులు కాలేదని, వాటిని పరిష్కరించాలని రైతులు కోరారు. తమ సమస్యలను తక్షణమే కలెక్టర్ దృష్టి తీసుకువెళ్లి పరిష్కరి స్తామని తహసీల్దార్ వారికి తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామసభ ఏర్పాటు చేశామని తెలియజేశారు.

గొర్రెల మందపై దూసుకెళ్లిన ట్యాంకర్

- 14 గొర్రెలు మృతి • రూ.10 లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు రోడ్డుపై వెళ్తున్న గొర్రెల మందపై అతివేగంగా వచ్చి దుసుకెళ్ళగా 5 పొడేండ్లు, 9 గొర్రెలు మహా సిమెంట్ ట్యాంకర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందగా 20 గొర్రెలు, పొట్టేళ్లకు తీవ్ర గాయాలు, కాళ్లూరినట్లు బాధితులు శారద, కతల మల్లయ్య, గోపాల చిన్న బాలయ్యలు తెలిపారు. వీటి విలువ 10 లక్షలు ఉంటుందని వారు తెలిపారు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందర రోడ్డుపై గొర్రెల మంద వెళ్తుండగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనుల కోసం టీఎస్ 29 టీ ఏవో 637 నెంబరు గల మహా సిమెంట్ ట్యాంకర్ కొల్లాపూర్‌కు అతివేగంగా వెళ్తూ గొర్రెల మందపైకి దూసుకెళ్లడంతో ఈ సంఘటన జరిగిందని బాధితులు శారద కథల మల్లయ్య, గోపాల చిన్న బాలయ్యలు తెలిపారు. మహా సిమెంట్ ట్యాంకర్ డ్రైవర్ పై ఓనరుపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఘనంగా వెంకట్రాంరెడ్డి ప్రథమ వర్ధంతి

తెలకపల్లి : మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరామిరెడ్డి ప్రథమ వర్ధంతికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మిద్దె రాములు, వెంకటస్వామి, తిరుపతయ్య, ముస్తార్, నసీర్, పాష, ఖలీల్, బాలరాజ్, తదితరులున్నారు.

విధి నిర్వహణలో గుర్తింపు తెచ్చుకోవాలి

- తపాలా జిల్లా అధికారి సుజన్ నాయక్

పెద్దకొత్తపల్లి : ఉద్యోగులు విధి నిర్వహణలో మంచి సేవలు అందించి గుర్తింపు తెచ్చుకోవాలని నాగర్‌కర్నూల్ తపాలాధికారి సుజన్ నాయక్ అన్నారు. శుక్రవారం సాతాపూర్ తపాలా సిబ్బంది వేదవతమ్మ పదవి విరమణ సందర్భంగా పెద్దకొత్తపల్లి పోస్ట్ ఆఫీస్‌లో పదవి విరమణ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా ప్రజలకు సేవలు అందించడం తమ వంతు కర్తవ్యమన్నారు. పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేదావతమ్మను తపాలా సిబ్బంది శాలువా పూల మాలతో సత్కరించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీకాంత్, సతీష్, సరిత, తపాల సిబ్బంది శేఖర్, గోపాల్, వనజ, నిరంజన్, సెమీ బేగం, జగన్, మమ్మద్ ఖాన్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను వెలికి తీయాలి : డీఈఓ

నవతెలంగాణ-కందనూలు



జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ కం సెలక్షన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.గోవిందరాజు హాజరై టోర్నమెంట్ కం సెలక్షన్ సంబంధించిన షెడ్యూలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలలో రెండో వారంలో మండలస్థాయి, మూడో వారంలో డివిజన్‌స్థాయి, సెప్టెంబర్‌లో జిల్లాస్థాయి టోర్నమెంట్స్ కం సెలక్షన్స్ నిర్వహించుకోవాలని జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులందరికీ తెలియజేశారు. జిల్లాలో ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీసి గతం కంటే మంచి ఫలితాలను సాధించడానికి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు..అదేవిధంగా జిల్లాలో గత నెల 57 మంది వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు రావడం వారందరినీ కూడా జిల్లా విద్యాశాఖారి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ మానుపాటి పాండు, జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి సీతారామ్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు, చెంచుల అభివృద్ధికి విద్యే మూలం

- కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవతెలంగాణ-అచ్చంపేట

చెంచులు, గిరిజనుల అభివృద్ధికి విద్దే మూలమని కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. గిరిజన భవన ఆవరణలో ఏర్పాటు చేసిన చెంచులక్ష్మి, కొమరం భీమ్‌ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, గిరిజనుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు డోలు, వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ గిరిజన భవనానికి చేరుకున్నారు. గిరిజన, చెంచు విద్యార్థిని, విద్యార్థులు గిరిజన ఆదివాసి సాంప్రదాయాలతో చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకు న్నాయి. వివిధ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన, చెంచు ఉపాధ్యాయ, ఉద్యోగస్తులను శాలువా, మెమెంటోలతో కలెక్టర్, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. 2004 నుండి ఆదివాసి దినోత్సవం నిర్వహి స్తున్నామన్నారు.



ఆదివాసుల హక్కుల కోసం కొమరం భీమ్ లాంటి వారు చాలా మంది యోధులు గతంలో పోరాడినారని తమ హక్కులను సాధించుకునేందుకు అనేక పోరాటాలు చేశారన్నారు. ఆదివాసీల హక్కుల గురించి చర్చించుకోవడానికి ఈ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజనులు అందరూ చదువు మీద ప్రత్యేక శ్రద్ధని చూపాలన్నారు. మంచిగా చదువు కుంటే భవిష్యత్తు తరాలకు మనం మార్గదర్శకంగా నిలబడతామన్నారు. ఈ పోటీ ప్రపంచంలో చదువు యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని ముందుకు సాగాలని, అత్యున్నతమైన గౌరవమైన పోస్టులలో ఆదివాసి బిడ్డలు నిలవాలన్నారు. మీకు ఏ ఇబ్బందులు ఉన్నా కలెక్టరేట్ యంత్రాంగం మీకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఆధార్, రేషన్ కార్డులు అందరికీ వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. చెంచులు కొంతమంది తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా తాను ప్రభుత్వంతో మాట్లాడి అన్ని త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గిరిజన, చెంచుగూడానికి రోడ్డు నిర్మించి, విద్య వైద్యం మెరుగైన వసతుల కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆదివాసీల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాటికి ఆదివాసి భవనానికి కాంపౌండ్ వాల్ కిచెన్ షెడ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట ఆర్డిఓ మాధవి, జిల్లా చెంచు సేవా సంఘం అధ్యక్షులు నాగయ్య, గిరిజన నాయకులు దాసరి శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్, పెద్దిరాజు, శంకరయ్య, నిమ్మల, శ్రీనివాసులు, డిప్యూటీ డీఎంహెచ్ఓ తారాసింగ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని దోచేస్తున్న కార్పోరేట్స్.. దేశం విడిచి వెళ్ళండి

- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు

భారతదేశాన్ని దోచేస్తున్న కార్పొరేట్ లూటర్స్ దేశం విడిచి వెళ్లండని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ చౌక్‌లో సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. కేంద్ర బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. దేశాన్ని దోపిడీ చేస్తున్న కార్పొరేట్స్ విదేశీ కార్పొరేటర్స్ దేశ విడిచి వెళ్లాలని క్విట్ ఇండియా స్ఫూర్తితో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సభలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



భారతదేశంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు వచ్చే విధంగా పాలన కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలో కార్మికులు పోరాటం ద్వారా సాధిస్తున్న కార్మిక హక్కులను చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. వాటిని రద్దు చేయాలని కేంద్ర బడ్జెట్‌లో సైతం ప్రజలకు, కార్మికులకు, రైతులకు అనుకూలంగా లేనందున బడ్జెట్‌ను సవరించి రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు, ప్రజానీకానికి లాభం చేకూర విధంగా బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటు పరం చేయకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలన్నారు. రైల్వే, ఓడరేవులు, విమానాశ్రయాలు, రోడ్లు మొదలగు వాటిని కార్పొరేటు గుత్త సంస్థలకు అప్పజెప్పడం మానుకొని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ప్రైవేట్ కంపెనీలో సైతం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శివశంకర్, సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, సంయుక్త కిసాన్ మోర్చా కో-కన్వీనర్స్ సి.బాల్ రెడ్డి, కృష్ణాజి, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, మధు, కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలి

నవతెలంగాణ-తాడూర్



గ్రామ పంచాయతీ కార్మికులకు ఏడు నెలల జీతాలు చెల్లించాలని మండల కార్యాలయం ముందు శుక్రవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ఏడు నెలల జీతాలు లేక వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికలు వచ్చిన హామీలను అమలుపర చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం ఎంపీడీవోకు అందజేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు భవాని పరశురాములు, భవాని సుబ్బయ్య, బాలయ్య, కురుమయ్య, జంగయ్య, వివిధ ఒక గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు సీపీఐ(ఎం) నివాళి

నవతెలంగాణ-కందనూలు

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో భూమిలేని పేదలందరి కోసం పేద ప్రజల ఆశయాలను సాధించడం కోసం ఆయన చూపిన పోరాట మార్గాన్ని ఎంచుకుంటామని పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో భూ సంస్కరణలు అమలుపరిచి భూమిలేని పేదలందరికీ భూమిని పంచి సామాజిక సమానతలను కార్మికుల కోసం కర్షకుల కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన పోరాడిన గొప్ప యోధుడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి.ఆంజనేయులు, రైతు సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, అధ్యక్షులు బాల్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, సురేష్, వెంకటేష్, మధు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

జీవకోటి మనుగడకు చెట్టే మూలం : కలెక్టర్



నవతెలంగాణ-అచ్చంపేట

భూమి మీద జీవకోటి మనగడకు చెట్టే మూలమని కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా వనమహోత్సవానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్, ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్డిఓ మాధవి, మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని ఐనోల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఉపాధ్యాయులు తుకారం, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సుమలత, ఏఈఓ విజయ్ కుమార్ ఉన్నారు.

కందనూలు : నాగర్‌కర్నూల్ పట్టణంతోపాటు మండలంలోని గుడిపల్లి, బిజినపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనంల్లో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గుడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలుతీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రాల్లో 18వ వార్డులో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి మొక్కలు నాటారు.కార్యక్రమంలో కౌన్సిలర్స్ జక్క రాజు, సునేంద్ర, కావలి శ్రీను, నిజాం, బాదం రమేష్, సుల్తాన్, పద్మమ్మ బచ్చన్న యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు హరీష్ గౌడ్, కొండ నాగేష్, పాపమ్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్‌లో తెలంగాణ ప్రభుత్వ అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా అటవీశాఖ రేంజర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా బాలుర గాంధీ స్మారక ఉన్నత పాఠశాల విద్యార్థులచే పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ముజీబ్ ఘోరీ, శివ, బయన్న, జయరాజ్, మంజుల, శ్రీను, నీలేష్, కిరణ్, లక్ష్మయ్య, నవీన్, అటవీ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా పెద్దకొత్తపల్లి స్పెషల్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రం, ఎంపీఓ వెంకటయ్య, ఏపీవో మంజుల, వెటర్నరీ డాక్టర్ మధు, డీఎల్పీఓ శ్రీరామ్, ఈసీ రామ్ మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శిరీష, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగశేషయ్య, విద్యుత్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ నాయక్, లైన్మెన్ సుదర్శన్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని స్వచ్ఛతనం-పచ్చదనంలో భాగంగా వడ్డెగేరి, ఊరిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణంలో మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్, ఉప సర్పంచ్ భీరం భాస్కర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు నందకిశోర్, వైద్య సిబ్బంది ఏఎన్ఎం లక్ష్మి అందరు కలసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో మధు, హైస్కూల్ ఉపాధ్యాయులు ఉదయ్ భాస్కర్, మొగిలియ్య, సింగోటం, గంగాధర్, షాకీర్ పాషా, మాజీ ఎంపీటీసీ కర్ణ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుంటి పిల్ల రాముడు, వంగూరి రాంప్రసాద్, ముచ్చపోతు శంకర్, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మండలంలోని తీగలపల్లి, కోడేరు గ్రామాలలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ పాఠశాలలలో మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుధాకర్ సింగ్, ఏపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రవితేజ, కస్తూరిబా ప్రిన్సిపాల్ ఎస్.కవిత, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వన మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు, వైస్ చైర్ పర్సన్, కమిషనర్ పట్టణ కౌన్సిలర్లు పచ్చని తెలంగాణనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనంలో శుక్రవారం 5వ రోజు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీగా వెళ్లి మిత్ర కాలనీ, ఎల్లూరు రోడ్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్, కమిషనర్, కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పట్టణ కౌన్సిలర్లు, విద్యార్థినులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి జీవించే స్వేచ్ఛ హక్కుకు విఘాతం కల్గించవదు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు

నవతెలంగాణ-బిజినేపల్లి



దేశంలోని ప్రతి ఒక్కరికి జీవించే స్వేచ్ఛ హక్కుకు విఘాతం కల్గించవద్దని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు అన్నారు. మండలంలోని పెద్దతాండలో శుక్రవారం గిరిజన ప్రాంత వాసుల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక సదస్సు నిర్వహించి మాట్లాడారు. గిరిజన తాండలు అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉండడం వల్ల అటవీ జంతువుల దాడితో పశుసంపద, పంటపొలాలు నష్టపోతున్నారని ఆయన దృష్టికి రావడంతో ఎప్పటికప్పుడు నిరుపేదలైన ట్రైబల్స్‌కు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా జీవించే హక్కులో భాగంగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అట్టుపల్లి పీహెచ్సీ వైద్య సిబ్బందిని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆహార అలవాట్లపై గిరిజన వాసులకు ఆయన అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని గంగారంలోని సీతారాముల ఆలయంలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేష్‌బాబు, జిల్లా జడ్జి సబిత, ఏజీపీ శ్యాంసుందర్, న్యాయవాదులు కేశవ్ రెడ్డి, శ్రీరామ్ ఆర్యా, బోనాసి రాంచందర్లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో అంజనేయులు, ప్రధాన అర్చకులు నరసింహ మూర్తి, రవిశర్మలు ఆలయ లాంచనాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట తహసీల్దారు శ్రీరాములు, సీఐ కనకయ్య, ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ బాల్‌రాజు, గ్రామస్తులు హరీష్ రెడ్డి, వీరేందర్, యాదయ్య తదితరులు ఉన్నారు.

ఐదు మండలాలకు ఇన్‌ఛార్జి ఎంఈఓగా చంద్రుడు



నవతెలంగాణ-వెల్దండ

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్న పాఠశాలలను పర్యవేక్షించే ఎంఈఓల నియామకంలో మాత్రం ఆచరణలో చూపడం లేదనడంలో అతిశక్తి లేదు. శుక్రవరం వెల్దండ నూతన ఇన్‌ఛార్జి ఎంఈఓగా చంద్రుడు బాధ్యతలు చేపట్టారు. మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ జీహెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న చంద్రుడుకి ఇన్‌ఛార్జి ఎంఈఓగా వెల్దండ మండలంతో పాటు, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, తెలకపల్లి మండలాలకు సైతం ఇన్‌ఛార్జి ఎంఈఓగా బాధ్యతలు ఉన్నాయి. పెద్దాపూర్ జీహెచ్‌ఎంగా విద్యార్థులకు పాఠాలు ఎలా బోధిస్తారో.. 5 మండలాల ఇన్‌ఛార్జి ఎంఈఓగా విధులు ఎలా నిర్వహించి విద్యాశాఖ బలోపేతానికి ఎలా కృషి చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారిందని మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. విద్యాశాఖ నిబంధనల ప్రకారం మండలానికి ఒక ఎంఈఓ పర్యవేక్షణ చేసి విద్యాశాఖ అభ్యున్నతికి పాటుపడేందుకు ప్రభుత్వం కృషి చేసేది. ఇదివరకు ఒకే మండలానికి ఎంఈఓ బాధ్యతలు చేపట్టి ప్రభుత్వ విద్యాలయాల ను ప్రతినిత్యం పర్యవేక్షించి గాడిన పెట్టేవారు. ఇప్పుడు జీహెచ్‌ఎం బాధ్యతలతో పాటు మండలాలకు మండల విద్యాధికారి బాధ్యతలు చేపట్టడంతో ప్రభుత్వ బడులను నిత్యం పర్యవేక్షించడం సాధ్యం కాదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని మండలవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికే వెల్దండ మండలం హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉండడంతో ఉపాధ్యాయులు నేనంటే నేను అనే విధంగా రకరకాల పైరవీలతో వెల్దండ మండలాన్ని ఎంచుకుంటున్నారు.తీరా ఇక్కడికి వచ్చి విద్యార్థుల విద్యకు కృషి చేయాల్సిన ఉపాధ్యాయులు పాఠశాలకు నిర్ణీత సమయానికి రాకపోవడంతో పాటు తమ సొంత వ్యాపారాలకు మొగ్గు చూపుతున్నారని మండలంలో తీవ్రంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో 9.30గంటలకు పాఠశాల ప్రారంభం ఉండగా నూతన ప్రభుత్వం పాఠశాల సమయాన్ని 9గంటలకు కుదించింది. ఇదివరకే విద్యార్థులు 9.30గంటల పాఠశాల సమయానికి ఉపాధ్యాయుల కంటే ముందే వచ్చి ఉపాధ్యాయుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు ఉండేవి.. ఇప్పుడు ప్రభుత్వం ఉదయం 9గంటలకు పాఠశాల ప్రారంభ సమయాన్ని నిర్ణయించడంతో ఎంతో మంది ఉపాధ్యాయులు ఆపసోపాలపడుతూ సమయం దాటాక పాఠశాలలకు చేరుకుంటునట్లు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ మధ్య కాలంలో హైదరాబాదులో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మా ప్రభుత్వానికి మీరే అంబాసిడర్లని కొనియాడారు. ఏదేమైనా ప్రభుత్వ ఉపాధ్యాయులను విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూలంగా విధులలో ఉంచాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

నిజాయితీ చాటుకున్న మహమ్మద్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం జొన్నల బొగుడ తపాల ఉద్యోగి అనిత తనకు సంబంధించిన మొబైల్ ఫోను పోగొట్టు కొన్నది. ఆ ఫోన్ విలువ విలువ రూ.20వేలు ఉంటుందని తపాలా ఉద్యోగి అనిత తెలిపింది. మొబైల్ ఫోన్ వెన్నచర్ల గ్రామానికి చెందిన మహబూబ్ అనే వ్యక్తికి దొరకగా ఆయన ఆ మొబైల్ ఫోనును తపాలా ఉద్యోగి సరితకు అందజేసి మానవత్వాన్ని, నిజాయితీని చాటుకున్నారు. నిజాయితీగా మొబైల్‌ను ఇచ్చిన మహమూద్‌ను తపాలా సిబ్బంది సరిత, గోపాల్ అభినందించారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి శుక్రవారం చిగుళ్లపల్లి వెంకటేశ్వర్లు(ఎన్ఆర్ఐ) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి తన స్వంత గ్రామం తూడుకుర్తి ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేయాలన్న సదాశయంతో విద్యార్థులకు, స్కూలుకు అవసరమైన ఆహుజా మౌత్ స్పీకర్, డ్రమ్స్, విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులను బహుకరించారు. ఎన్ఆర్ఐ వెంకటేశ్వర్లుతో పాటు తన తల్లి కమలమ్మ, బంధువులు శివకుమార్, కుమార్ రూ.30వేల విలువగల వస్తువులను పాఠశాలకు అందించారు. ఆర్థిక సహాయం అందించిన ఎన్ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులకు, తూడుకుర్తి ప్రాథమిక పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు రమావతి, రాజేందర్ రెడ్డి, నహేదా, హరీష్, ఏపీసీ చైర్మన్ రాధా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన సారాయి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన అదే గ్రామానికి చెందిన క్రికెట్ టీం యువకులు, కాంగ్రెస్ నాయకులు మృతుడి భార్య కృష్ణమ్మకు రూ.35వేలు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు శివ, రాజేశ్వర్ రావు, సరాయి తిరుపతయ్య, నక్క శేఖర్, యాదవ సంఘం గ్రామ నాయకులు సారాయి ఈరయ్య, క్రికెట్ టీం యువకులు మధుచారి, విజయ్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోవాలి

- తపాలా శాఖ అధికారి సుజన్ నాయక్



పెద్దకొత్తపల్లి : తపాలా పథకాలు పేదలకు లబ్ధిని కలిగిస్తాయని, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌కర్నూల్ తపాలా శాఖ అధికారి సుజన్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చంద్రకల్‌లో తపాలా శాఖ ఆధ్వర్యంలో తపాలా పథకాలపై ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా తపాలా అధికారి సుజన్ నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పొదుపు పథకాలను పేదలు, మధ్యతరగతి కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొదుపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో తపాల సిబ్బంది లబ్ధిదారులకు అందించడం అభినందనీయమన్నారు. తపాల శాఖలో కేవలం రూ.520 చెల్లిస్తే ప్రమాద బీమా కింద బాధిత కుటుంబాలకు రూ.10లక్షల తపాల శాఖ అందిస్తుందన్నారు.

18ఏళ్లు పైబడిన వారు 65ఏళ్ల వయసు లోపు ఉన్నవారికి ఈ బీమా వర్తిస్తుందన్నారు. దీనితోపాటు వివిధ పొదుపు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తపాల సిబ్బంది మహమ్మద్ ఖాన్, జగన్, శ్రీనివాస్ రెడ్డి, విష్ణుచారి, గ్రామీణ తపాల సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com

పంద్రాగస్టుకు పరేడ్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు

నవతెలంగాణ - నారాయణపేట

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరడ్ గ్రౌండ్ మైదానంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ శుక్రవారం అధికారులను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండులో స్టేజి, బారికేడ్లు, పార్కింగ్ స్థలాలు తదితర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు.

నేడు పేటలో విద్యుత్ అంతరాయం ..

నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.గంట వరకు ఉప విద్యుత్ కేంద్రంలో 11 కే.వీ ఫీడర్ మరమ్మతుల పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని నారాయణపేట ఏఈ మహమ్మద్ రఫీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న పిల్లల ఆసుపత్రి ఫీడర్ కింద పాత బస్టాండ్, మనోహర్ థియేటర్, హాజీ ఖాన్ పేట, రవితేజ స్కూల్, ఆర్డీవో కార్యాలయం, గురుడు వాడి, ప్రభుత్వ హాస్పిటల్, పళ్ళ, వెజిటేబుల్ మార్కెట్, మహంకాళి స్ట్రీట్, కిందిగేరి, ఓపెన్వెల్ ఏరియా,జంగిటి గడ్డ, శివాజీనగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు , ప్రజలు సహకరించాలని కోరారు. యాదగిరి ఫీడర్ కింద యాదగిరి రోడ్డు ప్రతిభ కాలేజ్ బ్యాక్ సైడ్ ఏరియా శాతవాహన కాలనీ ఏరియా గురుకుల స్కూల్ సత్యనారాయణ టెంపుల్ ఏరియా పళ్ళఎక్లాస్పూర్ రోడ్డు విద్యుత్ వినియోగ దారులు, వ్యాపారస్తులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.



వాయనాడు బాధితులను ఆదుకుందాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి

నవ తెలంగాణ - నారాయణపేట

కేరళ రాష్ట్రంలోని వాయనాడు వరద బాధితులకు అండగా ఉందామని సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. కేరళ రాష్ట్రంలోని వాయనాడు జిల్లాలో వరదల్లో సర్వం కోల్పోయిన వారిని ఆదుకునేందుకు తోచిన సహాయ,సహకారాలు అందించాలనిప్రజలను కోరారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. శుక్రవారం రూ. 12,710 రూపాయలు విరాళాల రూపంలో వచ్చాయని, వాటిని తెలంగాణ రాష్ట్ర కమిటీకి పంపించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన విరాళాలు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్ కు జమ చేయచేయనున్నట్లు తెలిపారు. వరదలతో వాయినాడు ప్రజలు ఆస్తులు, అంతస్తులతో పాటూ కుటుంబ సభ్యులను , ఆప్తులను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి మానవతా ధృక్పథంతో మనమందరం అండగా ఉండాలని, ఆర్థికంగా మన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రామ్, అంజిలయ్య గౌడ్, జిల్లా నాయకులు జోషి, బాలప్ప, కాశప్ప,దస్తప్ప,శివకుమార్,నరహరి,భీమేష్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్వచ్ఛదనం - పచ్చదనం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ఈ నెల 5వ తేదీ నుంచి 9 తేదీ వరకు మండలంలోని 23 గ్రామ పంచాయతీలో విజయవంతంగా ముగిసింది. చివరిరోజు శుక్రవారం ఓబులాపూర్ గ్రామ పాఠశాలలో అలాగే రోడ్డు ఇరువైపుల మొక్కలు నాటి రక్షణ కోసం జాలి చుట్టారు. మండలంలోని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాలలో తిరుగుతూ ప్రతి ఇంట్లో పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామాలలోని పాఠశాల ఆవరణలో గ్రామంలోని పిచ్చిమొక్కలు తొలగించి శ్రమదానం చేశారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. పల్లెలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. స్వచ్ఛ దనం- పచ్చదనం కార్యక్రమంలో ఉన్న అన్ని అంశాలను మండలంలో అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పత్రిక అధికారి జీవరత్నం , ప్రత్యేక అధికారులు ఎంపీడీవో ధనంజయగౌడ్ , సూపరింటెండెంట్ కొండన్న, వ్యవ సాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి, వెలుగు ఏపీఎం నిర్మల , వైద్యశాఖ అధికారులు, సిబ్బందితో పాటు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు , పంచాయతీ కార్యద ర్శులు, అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్లు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



నవ తెలంగాణ - మరికల్

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మరికల్ ఎస్ఐ మురళి సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు.. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఐ మురళి ఆధ్వర్యంలో మరికల్ పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీ నిర్వహించి వాహనాలకు బ్లాక్ ఫిలిం ఉంటే తొలగించారు. కేసులు నమోదు చేసి చలాన్ వేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని , ఒకవేళ అలాంటివి ఉపయోగిస్తే ఎంవీ ఆక్ట్ సెక్షన్ 77 ప్రకారం 735/- రూ. జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన ఆర్సీ, లైసెన్స్ పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని, రోడ్డు ప్రమా దాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. తల్లితండ్రులు మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని , మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. త్రిబుల్ రైడింగ్లో, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీస్ సిబ్బంది, అధికారులు సూచించారు.

ఊట్కూర్ ఎస్ఐగా ఎస్.కృష్ణంరాజు

నవ తెలంగాణ - ఊట్కూ ర్



ఉట్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ ఓగా ఎస్సైగా ఎస్ కృష్ణంరాజు శుక్రవారం పదవీ బాధ్య తలు చేపట్టారు. ఇంతకు ముందు మహబూబ్ న గర్ జిల్లా జడ్చర్ల డీటీసీ ట్రైనింగ్ సెంటర్ లో విధులు నిర్వ ర్తించి బదిలీపై ఉట్కూర్ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎస్సై బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి ఉట్కూరు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని, ప్రజా ఫిర్యాదులను పరిష్క రించాలని ఎస్ఐకి సూచించారు.

జూరాలలో 39 గేట్లు ఎత్తివేత

- 5యూనిట్ లో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
- స్వల్పంగా తగ్గిన వరద

నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో శుక్రవారం అధికారుల సమాచారం మేరకు వరద నీరు స్వల్పంగా పెరుగుతూ వస్తుంది. ఈ సందర్భంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు 39గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి రెండు లక్షల96వేల క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నారు. అదే తరుణంలో జూరాల ప్రాజెక్టులోని 318.516 నీటిమట్టం ఉండగా జూరాలలో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్ నుంచి 20 వేల 742క్యూసెక్కుల నీటిని దిగువకు వదు లుతు న్నారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులోని నెట్టెంపాడుకు 750 కోయిల సాగర్ 315 లెఫ్ట్ కెనాల్ 820రైట్ కెనాల్కు 717 బీమా టు750 ప్రాజెక్టు నుంచి మొత్తం మీద దిగువ ప్రాంతానికి రెండు లక్షల 91వేల 936 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

మొక్కలు నాటి.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవ తెలంగాణ - ధన్వాడ

ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం ట్రైనీ కలెక్టర్ గరిమ నరులతో కలిసి ధన్వాడ మండలం కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని తెలిపారు. గత సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం కొనసాగిందని తెలిపారు. ఈ ఐదు రోజుల పాటు అన్ని గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్యం, పరిశుభ్రత, తాగునీటి సరఫరా, విష జ్వరాల నివారణ, పర్యవరణ పరిరక్షణ తదితర వాటిపై అధికారులందరూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. తాగునీటి సరఫరా విషయమై మిషన్ భగీరథ ఈ ఈ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాలను పెద్ద పెద్ద మోటర్ల ద్వారా చందాపూర్ వరకు పంపింగ్ చేసి అక్కడ ఇసుక తో ఫిల్టర్ చేసి క్లోరినేషన్ తర్వాత పైప్ లైన్ల ద్వారా గ్రామాలలోని ఓవర్ హెడ్ ట్యాంక్ లకు అక్కడి నుంచి స్వచ్ఛమైన తాగునీటిని గ్రామాలు,పట్టణాలకు సంఫరా చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. వర్షాకాలంలో దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. పాఠశాల ఆవరణలో రెండు రోజులల్లోపు కిచెన్‌గార్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ హెచ్‌ఎంకు సూచించారు. అయితే పాఠశాలలో బాలికలకు మరు గుదొడ్ల కొరత ఉందని ఓ విద్యార్థిని కలెక్టర్ కు తెలపగా సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే తొమ్మిదో తరగతి చదివే నందిని అనే విద్యార్థిని 'మేడం మీలా నేను కలెక్టర్ కావాలంటే ఏం చేయాలి ?' అని అడగడంతో స్పందించిన కలెక్టర్ ముందు పదో తరగతి మొదటి మెట్టు అని, దానిపై ఫోకస్ చేసి కష్టపడి ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. కష్ట పడితే సాధించనిదంటు ఏది లేదని,



నారాయణపేట జిల్లా నుంచి కూడా ఇద్దరు, ము గ్గురు కలెక్టర్లుగా ఉన్నారన్నారు. ప్రస్తుతం ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల ఉత్తరాఖండ్ నుంచి ఇక్కడికి వచ్చిందని, ఆమె ఎంతో కష్టపడి చదువుకొని ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సింధుజ , మండల అధకారులు పాల్గొన్నారు.

48 గంటల్లో మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్డర్ కేసులో నిందితుడు ఏ-1 కృష్ణాను 48 గంటల్లో జిల్లా పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ 2 - 8- 2024న కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ వంతెన ఎన్హెచ్ 167 రోడ్డుపై మృతదేహాన్ని పడేసినందున, పంచాయతీ సెక్రెటరీ రఘు స్వామి ఫిర్యాదుపై కృష్ణ ఎస్ఐ ఎస్ ఎం నవీద్ కేసు నమోదు చేశారని, మక్తల్ సీఐ చంద్రశేఖర్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి విచారించగా మరణించిన వ్యక్తి మహేష్ తండ్రి స్వర్గీయ శాంతప్ప, వయస్సు 38 సం.వృత్తి ఆటో డ్రైవర్, గ్రామం జాకీర్ వెంకటాపురం, రాయచూర్ జిల్లా, కర్నాటక రాష్ట్రం అని తెలవగా సాంకేతికపరంగా ఇన్వెస్టిగేషన్ చేయగా నిందితుడు ఏ-1 కృష్ణ తండ్రి స్వర్గీయ దాసరి వెంకటేష్, 23 సంవత్సరాలు, ఆటో డ్రైవర్, ఖాదర్ గుండు గ్రామం, రైచూర్ జిల్లా, కర్నాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి . ఆయన అక్క లక్ష్మి కి 2009 లో మరణించిన మహేష్ తో వివాహం జరగగా వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్యాభర్తలకు తరచుగా గొడవలు జరుగుతుండేవి. మృతుడు మహేష్ తన భార్యని హత్య చేయగా ఈ విషయంలో మహేష్ పై కర్నాటక రాష్ట్రంలోని రైచూర్ జిల్లా, యెరగెరా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన కేసులో మహేష్ జైలుకు వెళ్లగా అప్పటికి ఏ-1 దగ్గర ముగ్గురు పిల్లలు ఉండి వారి బాగోగులు చూస్తుండేవారు. ఐదు నెలల క్రితం మహేష్ బెయిల్ పై విడుదలయ్యాడు. దానిపై పంచాయతీ నిర్వహించి మృతుడు తన కొడుకులకు ఒక్కొక్కరికీ రెండు ఎకరాలు , కుమార్తెకు ఒక ప్లాటు ఇస్తానని అంగీకరించి మళ్లీ పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. దీనికి సంబంధించి రెండు నెలల నుంచి పిల్లల బాగుకోసం భూమి, ప్లాటు గురించి అడగగా అయితే మహేష్ ఈ విషయాన్ని దాటవేశాడు. తనను తన కొడుకులకు భూమి రిజిస్ట్రేషన్ మాత్రమే చేస్తానని, అతను తన కుమార్తెకు ప్లాటు ఇవ్వడం ఇష్టం లేదని సమాధానం ఇచ్చాడు. అతను మళ్లీ పెళ్లి చేసుకుంటానని, ఇంకా అడిగితే నీ చెల్లెలిలా నిన్ను చంపేస్తానని బెదిరించాడు. ఏ-1 కృష్ణ నన్ను చంపే కంటే ముందు నిన్నే చంపేస్తా అని నిర్ణయించుకున్నాడు. బావమరిది అయిన మహేష్‌ను చంపడానికి ఒక ప్లాన్ రూపొందించాడు. వారి ప్లాన్ ప్రకారం తేది 2 - 8 - 2024న సాయంత్రం సమయంలో ఇద్దరు మద్యం తాగిన స్థితిలో ఉన్న సమయంలో ఏ-1 స్నేహితుడు అయిన ఏ-2 మైనర్ బా లుడు కలిసి అతన్ని కత్తితో నరికి, గొంతు కోసి అనంతరం మృతదేహాన్ని దుప్పటిలో ఉంచి ఆటో



మధ్యలో నుంచి అక్కడ నుంచి మరో దుప్పటి కప్పి కృష్ణానది వంతెన రోడ్డుపైకి తీసుకువచ్చి రక్తపు మరకలతో ఉన్న కత్తి దుప్పటి చొక్కాను నదిలో విసిరేశారు. తర్వాత మృతదేహాన్ని నదిలోకి విసిరేందుకు ప్రయత్నించారు. కానీ వీలు కుదరనందున మృతదేహాన్ని అక్కడే వదిలి పారిపోగా సాంకేతిక ఆధారంగా నిందితుడిని 48 గంటల్లో పోలీసులు పట్టుకొని శుక్రవారం తేదీ 9 - 8 - 2024న నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుని వద్ద ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో డీఎస్పీ ఎన్. లింగయ్య పర్యవేక్షణలో నిందితున్ని పట్టుకోవడంలో బాగా పనిచేసిన పోలీసులను మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ ఎస్ ఎం నవీద్, క్రైమ్ పోలీస్ కానిస్టేబుల్స్ ఏటీ సురేందర్ బాబు, అశోక్ కుమార్, శ్రీకాంత్ లను ఎస్పీ అభినందించారు.



ప్రజాపాలన పేరుతో మోసం : బీఎస్పీ

నవతెలంగాణ - మరికల్

ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుందని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొడ్డిగెల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్ర భుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైనట్లు తెలిపారు. య్యారని, ఎన్నికల సమయంలో తప్పుడు వాగ్దానాలు చేసి,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటికీ కనీస హామీలైన గృహజ్యోతి పథకం ఇండ్లు, ఒంటరి మహిళలకు రెండు వేల రూపాయలు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకుండా మోసం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి కొన్ని నెలలు గడుస్తున్నా పేదలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన అధ్వాన్నంగా తయారైతందని, తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిపక్షంలో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు పాలెం వెంకటయ్య, బీ ఎస్పీ నాయకులుకృష్ణ,అజయ్‌కుమార్,వెంకటేష్,తిమ్మరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి

- బాధిత కుటుంబసభ్యులు

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో గత మూడు రోజులుగా వరుసగా వర్షం కురియడంతో వినాయక్‌నగర్ లోని ఓ ఇంటి మీద్దే కూలిపోయింది. ఇల్లు కూలిపోవడంతో బాధితురాలు శాంతబాయ్ కుటుంబం రోడ్డుపై పడింది. రెండు గదులున్న మట్టి మీద్దె ఉన్న ఇంటిలో అక్కతోపాటు ఇద్దరు తమ్ముళ్లు, ఇద్దరు అన్నలు నివసిస్తున్నామని మాది పేద కుటుంబమని, ఇల్లు పూట గడవడం కష్టమని స్థానిక శాసనసభ్యులు, మున్సిపాలిటీ, స్థానిక అధికారులు, మా నిరుపేద కుటుంబ సభ్యులను ఆదుకోవాలని కోరారు. మట్టిమిద్దే తెల్లవారుజామున పడటంతో ప్రమాదం ఎవరికి జరగలేదని బాధితురాలు తెలిపారు.

ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని ..

కలెక్టర్‌కు వినతి



మహబూబ్‌నగర్ డెస్క్ : అమరచింత మున్సిపాలిటీ లోని దుంపాయి కుంటలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలో జరుగుతున్న స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్ కు సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి జీఎస్ గోపి, నాయకులు అజయ్, బుచ్చన్న లు కలిసి ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వివరించారు. గత 27 ఏళ్ల కిందట దుంపాయి కుంటలోని ప్రభుత్వ స్థలంలో 400 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల ను కేటాయింపు చేస్తూ ధ్రువీకరణ పత్రాలను ఇచ్చారు. అప్పటి నుంచి నేటి వరకు ఆ లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పొజిషన్ చూపించకుండా అధికారులు నిర్లక్ష్యం చేశారని కలెక్టర్ కు వివరించారు. గత రెండేళ్ల కిందట లబ్ధిదారులచే దుంపాయి కుంటలో ఆందోళనలు, ధర్నాలు చేసి లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాల పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆ దుంపాయి కుంటలో లబ్ధిదారులచే గుడిసెలు వేయించి నివాసం ఉండేటట్లు ఏర్పాటు చేసుకున్నారని నాయకులు వివరించారు. తక్షణమే కలెక్టర్ స్పందించి దుంపాయి కుంటలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పొజిషన్ చూయించి డబుల్ బెడ్ రూములను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శ్యాంసుందర్, లబ్ధిదారులు మంజుల, వసంత, గూడమ్మ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగపంచమి

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండలకేంద్రంలో శుక్రవారం ప్రతి సంవత్సరము శ్రావణ మాసంలో వచ్చే నాగ పంచమిని శుక్లపక్ష పంచమి రోజు జరుపుకోవడం ఆనవా యితీ. నాగుల పంచమి మరికల్ మండల కేంద్రంలో పాత కురువగేరి లో , భ్రమరాంబిక , మల్లికార్జున ఆలయ ఆవరణలో ఉదయం ఏడు గంటల నుంచి భక్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో భారీ ఎత్తున నాగులకు కొబ్బెర గిన్నెలో నాగ విగ్రహాలకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని పలు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నాగుల పంచమి జరుపుకున్నారు

రైతు రుణమాఫీలో అయోమయం : బీకేఎస్

నవతెలంగాణ - నారాయణపేట

రైతు రుణమాఫీలో గందరగోళం ఏర్పడిందని రైతులు, బీకేఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని బీకేఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట, ధన్వాడ, మరికల్, దామరగిద్ద, ఉట్కూరు మండలాల అధ్యక్షులు సమావేశం నిర్వహించి చర్చించారు. రుణమాఫీలో విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. చాలా గ్రామాల రైతులకు రేషన్ కార్డులేనందున చాలా మంది రైతులకు రుణమాఫీ రాలేదన్న విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా రుణమాఫీ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేషన్ కార్డుకు సంబంధం లేకుండా రుణమాఫీ చేస్తా అని చెప్పి,హామీ ఇచ్చిన సందర్భంగా రైతులు సంతోష పడ్డారని, కానీ బ్యాంక్ అధికారులు కుటుంబంలో ముగ్గురు, నలుగురు వ్యక్తులు ఉన్న ఒక్కరికే రుణ మాఫీ వర్తించడం జరుగుతుందని, మిగిలిన వారికి వ్యవసాయ అధికారులకు సంబంధించిన విషయం అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ దగ్గరికి వచ్చిన అకౌంట్లలో ఉన్నవి మాత్రమే మేము



రుణమాఫీ చేసి రెన్యువల్ చేసి మీకు అకౌంట్లో డబ్బులు వేస్తామని బ్యాంక్ అధికారులు తెలపడంతో రైతులకు గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయ పాసు పుస్తకాల పూచి కత్తుల మీద పొలం ఉన్న రైతులకి రుణం ఇవ్వడం జరిగిందని, బంగారు పై రుణాలు కూడా వ్యవసాయ పాసు బుక్కులపై అనుబంధంగా తీసుకోవడం జరిగినదని, వారికి కూడా రుణ మాఫీ చేయాలని కోరారు. రైతులు ఐదు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న రుణాలను మాఫీ చేస్తున్న సందర్భంగా రైతు విముక్తి కావాలని ఆర్థికంగా ఎదగడానికి మళ్లీ రుణ సదుపాయం కల్పించి రైతులకు న్యాయం చేయాలని భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర మండల అధ్యక్షులు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీర్మానించారు. అనంతరం భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్‌కు వివిధ డిమాండ్లతో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, బీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం

- తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ

నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు నిరంతరం వారి సంక్షేమం కోసం తపిస్తామని తెలం గాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్ అన్నారు. సభ్యత్వ అభియాన్‌లో భాగంగా రవి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండ లం లోని పెద్దజట్రం, అవుసలోనిపల్లి, బిజ్వార్, ఊట్కూ ర్ పులిమామిడి, గ్రామాలలోని పాఠశాలల్లో ఉపా ధ్యాయులను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జూలై నాటికే ప్రకటించాల్సిన పీఆర్ సీ ఇప్పటివరకు దాని ఊసేలేదని పేర్కొన్నారు 317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపా ధ్యాయ పోస్టులలో హెల్పర్స్, టీచర్లను నియ మించాలని డిమాండ్ చేశారు. నూతన రాష్ట్ర ప్రభు త్వం ఈ పీఆర్‌సీ పై ప్రత్యేక దృష్టి సారించాలని కో రారు. ఈ కార్యక్ర మంలో ఆయాపాఠశాలల





ప్రధానో పాధ్యాయులు వెంకట్ రెడ్డి, విజయే ంద్ర వర్మ, జిల్లా మీడియా ఇన్‌చార్జీ కిరణ్, మండల గౌరవ అధ్యక్షులు రామ చం ద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు రవీందర్ నాయక్, బన్నెష్, వెంకటేష్,రమేష్, శ్రీనివాస్, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో సికిందర్, సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మరికల్ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమ స్యలు పరిష్కారం, వారి సంక్షేమం కోసం తపిస్తా మన్నారు. 317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న డీఏ లు విడుదల చేయాలని, ఖా ళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో హెల్పర్ టీచర్లను నియమించాలని కోరారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు శ్రీను, జ్ఞానేశ్వర్, చంద్ర శేఖర్, సురేష్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com



గుర్రంగడ్డకు బోటు సౌకర్యం

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లిలోని పవిత్రమైన కృష్ణానది ఒడ్డున కృష్ణమ్మకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం గుర్రంగడ్డ ప్రజలకు ఏర్పాటు చేసిన బోటును ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గుర్రంగడ్డ గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు రాకపోకలకు బోటును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వివిధ రకాల పనుల పైన, వ్యవసాయ సంబంధించిన పరికరాలను ఎరువులను కొన డానికి గద్వాలకు రావడానికి బోటు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.అత్యవసరాన్ని బట్టి బోటును ఉపయోగించుకో వాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, ప్రజలందరూ అప్ర మత్తంగా ఉండాలని సూచించారు.త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారం భించి పూర్తి చేసి త్వరలో అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు,మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ విజయ్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ సర్పంచ్ బాలకృష్ణ రెడ్డి, మత్స్యకారుల శాఖ జిల్లా అధికారాలు ,కాంగ్రెస్ నాయకులుభాస్కర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, నీలేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, గ్రామస్తులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్లకు నాణ్యతమైన విద్యుత్

• డీఈ లక్ష్మణ్



నవతెలంగాణ - ఉండవల్లి

అల్లంపూర్ తాలూకా పరిధిలోని పలు వ్యవసాయం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ డీఈ లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం అల్లంపూర్ చౌరస్తాలోని గద్వాల అల్లంపూర్ సబ్ డివిజన్ అధికారులు రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. కమర్షియల్, ఇండస్ట్రియల్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన లిఫ్ట్ ఇరిగేషన్ల చైర్మన్లు , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ అంతరాయం..

అల్లంపూర్ చౌరస్తా పరిధిలోని సబ్ స్టేషన్‌లో మరమ్మతుల పనుల్లో భాగంగా శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని అలంపూర్ చౌరస్తా ఏడీ సయ్యద్ మక్బుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ పనుల్లో భాగంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటలవరకు అలంపూర్ సబ్ డివిజన్ మండలాల్లోని పరిధిలోని సబ్‌స్టేషన్ మరమ్మతుల పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అల్లంపూర్‌టౌన్, భీమవరం, ఉండవల్లి, అల్లంపూర్ చౌరస్తా , మారమునగాల, కోదండపురం, ఇటికల, ఆర్‌గార్లపాడు, సాతర్ల , బీచ్‌పల్లి , శాగాపురం , శాంతినగర్ టౌన్ , రామాపురం, మానవపాడు, కల్వకుంట్ల ,జల్లాపురం సబ్ స్టేషన్ ఆయా గ్రామాల సబ్‌స్టేషన్ పరిధిలోని అందరికీ విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు, విద్యుత్ వినియోదారులు సహకరించాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

• మండల ప్రత్యేక అధికారి కాంతమ్మ



నవతెలంగాణ - మల్దకల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి సీఈఓ కాంతమ్మ సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దపల్లి గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో బాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి కొన్ని ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీసం వారానికి ఒకరోజు అయినా నీరు నిల్వ లేకుండా చూడాలని ఇండ్ల యజమానులకు సూచించారు. నీరు నిల్వ ఉంటే అందులో తోక పురుగులు తయారై డెంగ్యూ మలేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశాలు లేకపోలేదని వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లు, ఆశా కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేసి వారికీ కూడ ప్రతి గ్రామంలో వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది , అంగన్వాడీ టీచర్లు , ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ టీచర్స్‌ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంగన్వాడీ టీచర్స్ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్పర్స్ అండ్ టీచర్స్‌లకు వేకెంట్ 8 సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నామని, త్వరగా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. రెండు యాప్స్ పనిచేయకపోవడంతో ఇబ్బందిగా ఉన్నది రెండు కలిపి ఒక యాప్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. అంగన్వాడీ సెంటర్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే ఉండే విధంగా పని భారం తగ్గించాలని కోరారు. బీఎల్ఓ డిపార్మెంట్లో తీసివేయాలి. పని భారం ఎక్కువగా ఉన్నదని, అంగన్వాడీ సెంటర్‌లోని పిల్లలకు మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫాం, ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని కోరారు. బీఎల్ఓ డబ్బులు ఇంతవరకు తీయలేదని వెంటనే ఇప్పించాలని కోరారు. అంగన్వాడి భవనాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని, అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో నూతన అంగన్వాడీ భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అంగన్వాడి టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు .

మహిళలు, విద్యార్థినులకు అవగాహన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

లైంగిక వేదింపులకు గురైన మహిళలకు భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు, వేధింపులకు గురయ్యే బాలికలు, మహిళలు విముక్తి పొందేందుకు భరోసా కేంద్రంను సంప్రదించాల్సిన ఆవశ్యకతపై శుక్రవారం భరోసా కేంద్ర బృందం గద్వాల్ పట్టణంలోని బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా కేంద్ర బృందం మాట్లాడుతూ భరోసా సేవలు , పని తీరు, ఫోక్సో చట్టం , వాటి శిక్షలు, యుక్త వయసులో వచ్చే ఆకర్షణలు , చదువు ప్రాముఖ్యత, మొబైల్ ఉపయోగం వల్ల కలిగే నష్టాలు, మహిళా సాధికారత గురించి(women empowerment), పెళ్లి చేసుకోవడానికి సరైన వయసు గురించి(Right age of marriage), తల్లి దండ్రుల యొక్క ప్రాముఖ్యత(importance of parents) , ఆత్మవిశ్వాసం (self esteem)గురించి, వేధింపులకు గురైనప్పుడు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 6303923257, డయల్ - గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భరోసా కో ఆర్డినేటర్ - శివాని, సిబ్బంది కవిత , స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రీన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ..

దేశాన్ని కాపాడుకుందాం : సీఐటీయూ





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నాడు దేశ స్వాతంత్రం కోసం పిలుపునిచ్చిన మహోన్నత ఉద్యమం క్విట్ ఇండియా స్ఫూర్తితో నేడు దేశాన్ని స్వదేశీ కార్పొరేట్ శక్తుల నుంచి కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. వెంకటస్వామి , వీవీ నరసింహ పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బడ్జెట్ కేటాయింపుల్లో కోతలను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు దేశ స్వాతంత్ర్యం కోసం సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేశారని, నేడు అదే స్ఫూర్తితో దేశాన్ని కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ శక్తుల హస్తాల నుంచి విడిపించడానికి కార్మికవర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు. బడ్జెట్ కేటాయింపులలో వ్యవసాయ , పారిశ్రామిక రంగాలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చర్యలు వేగంగా చేస్తున్నారని విమర్శించారు. స్వయం ఉత్పత్తి ఆధారిత వ్యవస్థను కాకుండా దిగుమతి ఆధార వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతో పాటు గ్రామీణ ఉపాధి హామీకి బడ్జెట్లో కోతలు విధించారని, దీంతో ఉపాధిఅవకాశాలు సన్నగిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో సామాన్యులను పేదలను ఆకాశానికి ఎత్తారని కానీ కార్పొరేట్ వ్యక్తులకు మాత్రం పన్నులలో రాయితీలు కల్పించే ఆ భారాన్ని పేదలపై నెట్టి వేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండి సంఘటితంగా పోరాడనప్పుడే దేశాన్ని కాపాడుకోగలమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ , రాజోలి మండల కార్యదర్శి లక్ష్మన్న, ఐద్వా జిల్లా కార్య దర్శి నర్మద , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ , భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సీతారాం,రైతుసంఘం నాయకుడు నరసింహ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఉండవల్లి

ఆగస్టు 9 దేశ స్వాతంత్రం కోసం ఇచ్చిన పిలుపు క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అని సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు ఉండవల్లి మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయక త్వం లోని కేంద్ర ప్రభుత్వం కార్మిక ,ప్రజా, రైతు వ్యతిరేక పా లన కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ వ్యక్తులకు కట్టబెట్టుతూ దేశ సర్వ భూ మధ్య అనితాకట్టు పెడుతున్నారని విమర్శించారు. డీజిల్ , పెట్రోల్ , గ్యాస్ , నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని అన్నారు. పార్లమెంటులో రైతు వ్యతిరేక మూడు చట్టాలను తీసుకొచ్చి నిరంకుశంగా ఆమోదింపజేసినప్పటికీ కార్మిక ఐక్యత ఉద్యమాలతో వెనక్కి తీసుకోక తప్పలేదని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య చీలికలు తెప్పిం చిందని ఎద్దేవాచేశారు. కేంద్రప్రభుత్వం కనీసం మద్దతు ధర చట్టం వ్యవసాయ కార్మికలకు ఉపాధి పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్డులను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనాల చట్టాన్ని సవరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలుచేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాన్నారు.కార్యక్రమంలో నర్సింలు, పాండు, వెంకటేశ్వర్లు ,గోపీనాథ్ , రాఘవేంద్ర , రాముడు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

• అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాబోవు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాల యంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఈ - పంచాయతీ ఆపరేటర్లకు గ్రామ పంచాయతీ ఎన్నికలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ఓటరు జాబి తాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండా లన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొం దించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామ పంచా యతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ టి - పోల్ లో గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా నుంచి వార్డుల వారీగా మ్యాపింగ్ చేయా లని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహి ంచనున్న ప్రతి ఒక్కరూ ఎలెక్షన్ పనులను నిబ ద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా టీ పోల్‌లో ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలనీ, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, శిక్షణ అధికారి రమేష్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఈ - పంచాయతీ ఆపరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

డీజేఎఫ్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

• దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్, గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటన్న



నవతెలంగాణ - ధరూర్

దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సదస్సు మహాసభలను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్, గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటన్నలు కోరారు. శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర దళిత జర్నలిస్టులు అందరూ ఈనెలలో జడ్చర్లలో జరగబోయే ఈ సదస్సుని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఎన్ని కల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించిన అంబేద్కర్ అభయ హస్తం, రూ.12 లక్షల పథకాన్ని ముందుగా దళిత జర్నలిస్టులకు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో పాటు ప్రతి జిల్లాలో దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీ నెంబర్ స్థానం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లాలని డిమాండ్ చేశారు. ఈనెలలో జరిగే రాష్ట్ర మహా సభలకు దళిత జర్న లిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటికుంట తిరుమల్,శాంతిరాజు పాల్గొన్నారు.



చెక్కుల పంపిణీ

ఇటిక్యాల : ఎర్రవల్లి : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వివిధ గ్రామా లకు చెం దిన 52 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ది దారులకు రూ. 52,06,032ల చెక్కు లను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అంద జేశారు. ఈ కార్యక మంలో సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, హను మంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



నవ తెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండల పరిధిలోని తిమ్మాపూర్ రైతు వేదికలో శుక్రవారం ఎర్రవల్లి మండల సెక్టార్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుబంధ పోషక ఆహారలపై ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశా వర్కర్లకు ఐసీడీఎస్ సూపర్వైజర్ సంధ్య అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎదుగుదల బాధతో బాధపడుతున్న పిల్లలు అనగా ఎత్తుకు తగ్గ బరువు వయసుకు తగ్గ బరువు లేని పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించడంపై చర్చించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు కలిసికట్టుగా పనిచేసే ఈ పెరుగుదల లోపాన్ని సమర్థవంతంగా తగ్గించడంపై దృష్టి సాధించాలని, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్వైజర్ వెంకటేష్, ఎం పి హెచ్‌ఈ ఓశేఖర్, అభినయన్ రఘునందన్, ఓహెచ్ఓ కోఆర్డినేటర్ సురేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి యువతిని పెళ్లి చేసుకోమని బెదిరించి, యువతీ ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన కేసులో నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష రూ.12 వేల జరిమానా విధించిన ఘటన గద్వాలలో చోటుచేసుకుంది. ఒంటరిగా ఉన్న యువతీ ఇంట్లోకి నిందితుడు అక్రమంగా ప్రవేశించి తమనే పెళ్లి చేసుకోవాలని లేదంటే చంపేస్తానని బెధిరించి యువతి ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష రూ.12వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ అసిస్టెన్స్ సెషన్స్ కోర్టు గద్వాల్ మేజిస్ట్రేట్ గంటా కవిత శుక్రవారం తీర్పు వెల్లడించారు.

కేసు వివరాలు ..

గద్వాల్ మండలము నది అగ్రహారానికి చెందిన యువత తేది 05/12/2020 గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి తేది 02.12.2020న గ్రామంలో యువతీ తన ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి మధ్యాహ్నం సమయంలో బోయ కృష్ణ తండ్రి వెంకట్రాములు (27) ఇంటిలోకి వచ్చి నువ్వు నన్ను పెళ్లి చేసుకొవాలి, లేకుంటే నిన్ను చంపివేస్తానని, నీకు ఇష్టం ఉన్నా లేక పోయినా నన్నే పెళ్లి చేసుకోవాలని బెధిరిస్తూ ఇంటి తలుపులు వేయగా యువతి అరుస్తూ తలుపులూ తీసేందుకు ప్రయత్నించగా తియ్యనియ్యలేదు.. కొద్దిసేపటికి యువతీ తల్లి పొలం పనుల నుంచి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చి తలుపు తెరిచి ఎందుకు గడే పెట్టినావని నిందితుడిని ప్రశ్నించగా మీ అమ్మాయినీ నాకే ఇచ్చి పెళ్లి చేయాలి, ఎప్ప టికైనా మీ అమ్మయినీ పెళ్లి చేసుకునేది నేనే అంటూ ఇంటి నుంచి పారిపోయాడు. ఈ విషయం ఎవరకైనా చెప్పితే తమ కుటుంబ పరువు పోతుందని దరఖాస్తు ఇచ్చుటకు ఆలస్యమైనదనీ ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదు పై పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు.. విచారణ చేపట్టిన పోలీస్ అధికారులు నిందితుడు అక్రమంగా యువతి ఇంట్లోకి వచ్చి పెళ్లి చేసుకోవాలని బెధిరించిన విషయం నిజమేనని తేలడంతో గద్వాల్ టౌన్ పోలీసులు క్రైమ్ నం 289/2020 , 452,354,506గా కేసు నమోదు చేశారు.(రెండు రోజుల తరువాత తన కుటుంబం పరువు పోయిందని యువతి పొలం దగ్గర చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది- 306 సెక్షన్ కింద కేసు నమోదైంది. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ చేశారు. తదుపరి విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు ఆదేశాల మేరకు కోర్టులో కేసు ట్రయల్ సమయంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్ పర్యవేక్షణలో , డీఎస్పీ సత్యనారాయణ సూచనలతో గద్వాల్ సీఐ బీమ్ కుమార్ , టౌన్ ఎస్సై శ్రీనివాస్ కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేశారని తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపల్ అసిస్టెన్స్ సెషన్స్ కోర్టు గద్వాల్ మేజిస్ట్రేట్ గంటా కవిత ఇరువురి వాదనలు విన్నా తరవాత నిందితుడు బోయ కృష్ణ తండ్రి వెంకట్రాములు కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష రూ.12 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నేరస్థుడికి జైలు శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ స్వామి, విచారణ అధికారులు హరి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్‌లు శివ కుమార్, తిప్పన్న , లైసన్ అధికారి లక్ష్మణ్‌ల కృషిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై ఏలాంటి నేరాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని, మహిళల రక్షణకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆనేక చర్యలు చెపట్టిందన్నారు. వారి రక్షణకు షీ టీమ్స్ ఎప్పుడూ పని చేస్తున్నాయని, నేరం చేసిన వారికి న్యాయ స్థానంలో శిక్ష తప్పదని ఈ రోజు మెజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పు అందుకు నిదర్శనమని అన్నారు.

పార్థీవ దేహానికి నివాళి

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ కేటీదొడ్డి మండలం నందిన్నె గ్రామానికి చెందిన జగదీష్‌గౌడ్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బసు హన్మంతు నాయుడు వారి స్వగృహానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నందిన్నె ఈరన్న, ధరూర్ రవీందర్ నాయుడు, కొండాపురం ప్రహ్లాద్, భాస్కర్, గంగాధర్, కామేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

